Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
Cell: 93953 85229 86887 83383
hmda GHMC RERA
TC
GSTIN : 36AALCT0108J1ZD
CIN :U68200TS2024PTC185715
TAGARAM CONSTRUCTIONS DREAM TO REALITY
TAGARAM
CONSTRUCTIONS PRIVATE LIMITED

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 165 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | బుధవారం 20 నవంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

# రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలి



## ఒక్కసారి ఓడిస్తే ప్రజలకు మొహం చూపరా?

- కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు
- హనుమకొండలో ప్రజా పాలన - ప్రజా విజయోత్సవ సభ
- కేసీఆర్ ఫాంహౌస్‌లోనే ఉండాలని సీఎం ఎద్దేవా
- పది నెలల కాలంలో కేసీఆర్ ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారని వ్యాఖ్య

**శాసనసభ / హైదరాబాద్ :** ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్ అభివృద్ధి చెందుతుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను అభివృద్ధి చేసినట్లేనని అన్నారు. విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయని తెలిపారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలు ఉన్నాయని.. కానీ తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు ఒకేఒక విమానాశ్రయం ఉందని చెప్పారు. గత ప్రభుత్వం చేయని పనులు మేం చేస్తుంటే కొందరు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగిన ప్రజా పాలన – ప్రజా విజయోత్సవ బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గ్యాస్ సిలిండర్ ధరను ప్రధాని మోదీ రూ.1200కు చేర్చారని గుర్తు చేశారు. రాష్ట్రంలో మాత్రం రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇచ్చారానని ప్రశ్నించారు.

మిగతా »»3లో

## ఎస్ఐపీబీలో రూ.85,083 కోట్ల పెట్టుబడులకు మార్గం సుగమం

- ఏపీలో పెట్టుబడులు పెట్టే సంస్థలపై చర్చ
- ఉద్యోగాలు కల్పించే సంస్థలకు ప్రోత్సాహకాలు
- పరిశ్రమలకు అనుమతులు, భూకేటాయింపులకు ఆమోదం

3



**అమరావతి / శాసనసభ :** ఏపీ సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశం జరిగింది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు తొలి సమావేశానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నారాయణ, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, కందుల దుర్గేశ్, గొట్టిపాటి రవికుమార్,సుభాష్, బీసీ జనార్దన్ రెడ్డి, సీఎస్, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఎస్ఐపీబీ తొలి సమావేశంలో 85,083 కోట్ల పెట్టుబడులకు మార్గం సుగమమైంది. రూ.85,053 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు.

## బ్రెజిల్ అధ్యక్షుడు సిల్వాతో ప్రధాని మోడీ భేటీ..
## ద్వైపాక్షిక సంబంధాలపై చర్చ

3




- జీ 20 సదస్సులో పాల్గొన్న ప్రధాని మోదీ
- దేశాధినేతల చర్చల అంశాలను ఎక్స్ వేదికగా వెల్లడించిన ప్రధాని
- దేశాల ప్రజల మధ్య సంబంధాలను బలపరిచేందుకు పని చేస్తామని వెల్లడి

## ఖబడ్దార్ రేవంత్ రెడ్డీ...
## రాకెట్ వేగంతో తిరిగి వస్తా: లగచర్ల నిందితుడు సురేశ్



- లగచర్ల కేసులో ఈ రోజు పోలీసుల ఎదుట లొంగిపోయిన సురేశ్
- పోలీసులు తీసుకెళుతుండగా మీడియాతో మాట్లాడిన సురేశ్
- రైతుల పక్షాన పోరాడుతానని వ్యాఖ్య

మిగతా »»3లో

## వరంగల్ అభివృద్ధి కోసం అద్భుతమైన మాస్టర్ ప్లాన్ రూపొందించాం



**శాసనసభ / హైదరాబాద్ :** వరంగల్‌ను అన్ని రంగాల్లో సమానంగా అభివృద్ధి చేయడమే రాబోయే తరాలకు ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హన్మకొండలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ, వరంగల్ అభివృద్ధి కోసం అద్భుతమైన మాస్టర్ ప్లాన్ రూపొందించామని వివరించారు.

మిగతా »»3లో

## వచ్చే పదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల మేర వడ్డీ లేని రుణాలిస్తాం



**శాసనసభ / హైదరాబాద్ :** హనుమకొండలో ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వరంగల్ ఒక్క పట్టణానికి 6 వేల కోట్ల పనులను మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం ఇది అని, వరంగల్ పట్టణాన్ని మహా నగరాన్ని చేసే దిశగా ఈ ప్రభుత్వం అడుగులు వేస్తున్నామన్నారు.

వివరాలు »»3లో

## అధికారం శాశ్వతం కాదు: విడదల రజని



- జైల్లో ఉన్న కోటిరెడ్డిని పరామర్శించిన విడదల రజని
- అక్రమ కేసు పెట్టి జైలుకు పంపారని మండిపాటు
- పథకం ప్రకారం వైసీపీ నేతలను జైలుకు పంపుతున్నారని విమర్శ

**అమరావతి / శాసనసభ :** అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని కూటమి నేతలు గుర్తుంచుకోవాలని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజని అన్నారు. నరసరావుపేట జైల్లో ఉన్న వైసీపీ నేత సింగారెడ్డి కోటిరెడ్డిని ఈరోజు రజని పరామర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

వివరాలు »»3లో

## కాంగ్రెస్ సంబురాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు.. రేవంత్ రెడ్డిపై మండిపడ్డ ఈటల రాజేందర్



మిగతా »»3లో



## చేతగానోనికి మాటలెక్కువ.. చేవలేనోనికి బూతులెక్కువ.. రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

మిగతా »»3లో

# కాళోజీ కళాక్షేత్రం ప్రజలకు అంకితం



**శాసనసభ / హైదరాబాద్ :** ప్రజాకవి కాళోజీ నారాయణరావు పేరిట నిర్మించిన కాళోజీ కళాక్షేత్రాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించి..జాతికి అంకితం చేశారు. మంగళవారం మధ్యాహ్నం 3.45 గంటలకు హెలికాప్టర్‌లో హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రానికి చేరుకున్న సీఎం.. రూ.95 కోట్ల వ్యయంతో నిర్మించిన కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కాళోజీ నారాయణరావు కాంస్య విగ్రహాన్ని డ్రోన్ కెమెరాతో ఆవిష్కరించారు. అనంతరం కాళోజీ విగ్రహానికి పూలు వేసి నివాళు లర్పించారు. కాళోజీ ఆర్ట్స్ గ్యాలరీలోని కాళోజీ రచనలు, పుస్తకాలను పరిశీలించారు. కాళోజీ డాక్యుమెంటరీని మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి వీక్షించారు. కాళోజీ కుటుంబసభ్యులను కలిసి మాట్లాడారు. అంతకుముందు వరంగల్ మాస్టర్‌ప్లాన్-2041ను సీఎం ఆవిష్కరించి ఆమోదం తెలిపారు. ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లాల పరిధిలో పనిచేసే నార్కోటిక్ పోలీసస్టేషన్లను వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో ప్రజాపాలన విజయోత్సవ సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఆర్ట్స్ కాలేజీ మైదానంలో మహిళా సంఘాల ప్రతినిధులు ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించి.. వారితో కొద్దిసేపు ముచ్చటించారు. సభలో ప్రసంగం ముగిసిన అనంతరం 22 జిల్లాల్లో రూ.105 కోట్లతో నిర్మించే మహిళాశక్తి భవనాలను వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో వివిధ జిల్లాలో మృతి చెందిన మహిళల కుటుంబ సభ్యులకు రూ.35 కోట్ల బీమా చెక్కులను అందజేశారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి తన సెంటిమెంట్‌గా హనుమకొండలోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సభ విజయవంతమయింది. ఉమ్మడి వరంగల్‌తోపాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి కూడా మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. సీఎం రేవంత్ ప్రసంగానికి క్యాడర్ నుంచి భారీగా స్పందన లభించింది. అంచనాలకు తగ్గట్టుగా సభా ప్రాంగణం నిండిపోవడం కాంగ్రెస్ నేతల్లో జోష్‌ను నింపింది.

**ఎమ్మెల్యే మాధవరెడ్డి మళ్లీ దుమ్మా...**

సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రెండోసారి దుమ్మా కొట్టారు. తొలి నుంచి రేవంత్‌రెడ్డితో ఆయన అంటీముట్టనట్టుగానే వ్యవహరిస్తున్నారు. జూన్ 29న హనుమకొండ కలెక్టరేట్‌లో సీఎం నిర్వహించిన ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశానికి కూడా ఎమ్మెల్యే మాధవరెడ్డి హాజరు కాలేదు. స్థానికంగా ఉండి కూడా సీఎం పర్యటనకు దూరంగా ఉన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహించిన సభలో కూడా ఎమ్మెల్యే పాల్గొనకపోవటం చర్చనీయాంశంగా మారింది.

**విపక్ష, విద్యార్థి సంఘాల నేతల అరెస్టు**

హనుమకొండ టౌన్: సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు.. నిరసనలకు సిద్ధమైన వివిధ రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాల నాయకులను సోమవారం అర్ధరాత్రి నుంచే ముందస్తు అరెస్టు చేశారు. కుడా మైదానం నుంచి ఇందిరా మహిళా శక్తి విజయోత్స సభ జరిగే ఆర్ట్స్ కళాశాల మైదానం వరకు అడుగడుగునా పోలీసులు పహారా ఏర్పాటు చేశారు. సీఎం కాన్వాయ్ సభాస్థలికి వచ్చే సమయంలో స్వేరోస్ ఆధ్వర్యంలో అదాలత్ వద్ద అందోళనకు సిద్ధమవుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. కాళోజీ కళాక్షేత్రంలో కళాకారుల విగ్రహాలను ఏర్పాటు చేయాలంటూ కాళోజీ జంక్షన్‌లో సౌత్ ఇండియా స్టూడెంట్ ఆర్గనైజేషన్, తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసనకు ప్రయత్నిస్తుండగా వారిని అరెస్టు చేశారు.

# గిరిజనుల అభివృద్ధే లక్ష్యం



**శాసనసభ / హైదరాబాద్ :** గిరిజన వర్గాన్ని విద్య, వైద్య, ఆర్థిక, సామాజిక పరంగా అభివృద్ధి చేయడం అందరి బాధ్యత అని..వారి కళలు, సంప్రదాయాన్ని ప్రోత్సహించడం దిశగా లోకమంథన్ నిరంతరం పనిచేస్తోందని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా హైదరాబాద్‌లో లోక్‌మంథన్-2024 పేరుతో అంతర్జాతీయ సదస్సు, సాంస్కృతిక ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని ప్రకటించారు. శిల్ప కళా వేదికగా ఈ నెల 21 నుంచి 24 వరకు జరిగే ఎగ్జిబిషన్, కల్చరల్ ఫెస్టివల్‌ను మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు ప్రారంభిస్తారని తెలిపారు. 22న వివిధ దేశాల ప్రతినిధులతో మేధోమథనం కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రారంభిస్తారని తెలిపారు. మంగళవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. భారత్‌తో పాటు వివిధ దేశాల నుంచి పలు రంగాల ప్రతినిధులు లోక్‌మంథన్ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. దేశ నిర్మాణంలో సమాజం పాత్ర, ఆత్మనిర్భరత సాధించేందుకు చేయాల్సిన కృషి తదితర అంశాలపై ఇందులో చర్చ జరుగుతుందని తెలిపారు. **మతపరమైన రిజర్వేషన్లకు స్థానం లేదు..** రాజ్యాంగంలో మతపరమైన రిజర్వేషన్లకు స్థానం లేదని కిషన్‌రెడ్డి అన్నారు. మతపరమైన రిజర్వేషన్ల అంశం సుప్రీంకోర్టు పరిధిలోనిది అని మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ.. అధికారంలోకి వస్తే మహారాష్ట్రలో రిజర్వేషన్లను అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడటం దారుణమని అన్నారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలకు ఇది నిదర్శనమన్నారు. టీటీడీ బోర్డు తీసుకున్న నిర్ణయాలను కిషన్‌రెడ్డి స్వాగతించారు. మందిరంలో హిందువులు మాత్రమే పనిచేయాలనే నిర్ణయాన్ని సమర్థిస్తున్నట్లు తెలిపారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై వచ్చే నెల 1 నుంచి 5 వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీజేపీ నిర్ణయించింది. హామీల అమలులో వైఫల్యాలను ఎండగడుతూ పార్టీ 1న చార్జ్‌షీట్ విడుదల చేయనుంది.

# మొదటి విడతలో వెయ్యిమందికి ఉద్యోగాలు




**శాసనసభ / హైదరాబాద్ :** ఆవిష్కరణలకు ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆరోగ్య సంరక్షణ రంగానికి టెక్నాలజీ సొల్యూషన్లు అందించే ప్రముఖ ఆరోగ్య సేవల సంస్థ ఎవర్‌నార్త్.. హైదరాబాద్ హైటెక్ సిటీలోని సాత్వా నాలెడ్జ్ పార్కులో ఏర్పాటు చేసిన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను (జీసీసీ) మంగళవారం ఆయన ప్రారంభించారు. ఎవర్ నార్త్ 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యకలాపాలు నిర్వహిస్తుందని, తొలి దశలో వెయ్యిమందికి ఉద్యోగాలు కల్పిస్తుందని, పరోక్షంగా చాలామందికి ఉపాధి దొరుకుతుందని శ్రీధర్‌బాబు తెలిపారు. ఆరోగ్య సేవల రంగంలో ఆవిష్కరణలకు ఇది దోహదపడు తుందని వెల్లడించారు. ఎవర్ నార్త్ 1.9 కోట్ల మంది భారతీయులకు ఆరోగ్య సేవల సాంకేతికతను అందిస్తోందని, సంస్థకు 30 పైగా దేశాల్లో 75 వేలమంది ఉద్యోగులు, 18.6 కోట్ల వినియోగదారులు ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. కాగా.. ఇంజనీరింగ్ విద్యార్థుల్లో ప్రతిభకు పదును పెట్టడమే లక్ష్యంగా తాము ప్రస్తుతం వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నామని కంపెనీ డైరెక్టర్ (హెచ్‌ఆర్) యదుకిశోర్ తెలిపారు. ఒక్కో బ్యాచ్‌లో 40 మంది చొప్పున విద్యార్థులకు హెల్త్‌కేర్ రంగానికి సంబంధించిన టెక్నాలజీల్లో శిక్షణ ఇచ్చి వారిలో మంచి ప్రతిభ గల వారిని ఉద్యోగాల్లోకి తీసుకుంటామని ఆయన చెప్పారు. మరిన్ని కళాశాలల తో ఇలాంటి భాగస్వామ్యాలు కుదుర్చుకునే యోచన ఉన్నదన్నారు.నాపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టండి కాటారం, నవంబరు 19: భూపాలపల్లి జిల్లా కాటారం మండలానికి చెందిన బీజేపీ నాయకుడు చల్లా నారాయణరెడ్డి తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, వాటిపై విచారణ చేపట్టి నిజాలు నిగ్గుతేల్చాని డీజీపీ జితేందర్‌కు మంత్రి శ్రీధర్‌బాబు ఫిర్యాదు చేశారు. మంథని నియోజకవర్గంలోని కొందరు బీజేపీ, బీఆర్‌ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. సోషల్ మీడియాలో ఏం మాట్లాడినా చెల్లుతుందనే ధోరణి పెరిగిపోయిందని, ఈ నీచ సంస్కృతికి చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి మంగళ వారం 'ఆంధ్రజ్యోతి'తో ఫోన్‌లో మాట్లాడారు. నిష్పక్ష పాతంగా సమగ్ర దర్యాప్తు చేయించి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరినట్లు వెల్లడించారు.

# చేసింది చెప్పలేక కేసీఆర్‌ను తిడతావా?



**శాసనసభ / హైదరాబాద్ :** 'అధికారంలోకి వచ్చాక ప్రజలకు చేసిందేమీ లేదు.. నువ్ ఏంచేశావో చెప్పలేక పిచ్చి మాటలు మాట్లాడి.. కేసీఆర్‌ను తిడతావా? కాంగ్రెస్ విజయోత్సవ సభలో 11 నెలల ప్రగతి చెప్పకుండా కేసీఆర్ నామస్మరణ చేసినంత మాత్రాన నీ పాపం పోదు' అని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. వరంగల్ సభలో సీఎం వ్యాఖ్యలపై మంగళవారం ఒక ప్రకటనద్వారా ఆయన స్పందించారు. 'శతగానోనికి మాటలెక్కువ. చేవలేనోనికి బూతులెక్కువ అన్నట్లుగా ఆయన పరిస్థితి ఉంది. నువ్వెంత గింజుకున్నా లాభంలేదు. అశోక్‌నగర్ నిరుద్యోగుల నుంచి లగచర్ల దాకా, రైతుల నుంచి గిరిజన బిడ్డల దాకా నువ్వు చేసిన ఘోరాలు సమసిపోవు. తెలంగాణ ప్రజలు మరిచిపోరు. కేసీఆర్‌లాంటి గొప్పవ్యక్తి నీ జీవితంలో అర్థంకాడు. తొక్కుకుంటూ వచ్చానని గప్పాలు కొడుతున్నవ్. అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ నాయకులను తొక్కినవ్.. షార్ట్‌కట్‌లో అధికారం చేజిక్కించుకొని ఇప్పుడు ప్రజలను తొక్కుతున్నావ్' అని హరీశ్ ధ్వజమెత్తారు. అన్నివర్గాలను విజయవంతంగా మోసంచేసిన కాంగ్రెస్ జరపాల్సింది విజయోత్సవం కాదని, అపజయోత్సవాలని పేర్కొన్నారు. ఏం సాధించావని సంబరాలు జరుపుకొంటున్నావని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. కాగా, నిజనిర్ధారణ కోసం లగచర్లకు వెళ్తున్న సామాజిక కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమని హరీశ్‌రావు మండపడ్డారు. పీవోడబ్ల్యూ నాయకురాలు సంధ్య, ఇతర మహిళాసభ్యుల పట్ల ప్రభుత్వ నిరంకుశవైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. అధికారం ఉందని సాధారణ ప్రజలనే కాదు, జర్నలిస్టులు, మానవహక్కుల కార్యకర్తలను నిర్బంధాలకు గురిచేస్తున్నారని, రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నిర్బంధ, నిరంకుశ, రాక్షస పాలన కొనసాగిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. కాగా ఈ ఏడాది సెప్టెంబరు 9న కాళోజి జయంతి సందర్భంగా, సాహితీవేత్త నలిమెల భాస్కర్‌కు కాళోజీ నారాయణరావు సాహితీ పురస్కారం ప్రకటించి ఇప్పటివరకూ ప్రదానం చేయకపోవడం శోచనీయమని హరీశ్ రావు విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్ బీఆర్‌ఎసపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడకుండా కాంగ్రెసలో జరుగుతున్న కుమ్ము లాటల గురించి పట్టించుకోవాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 11 నెలల్లోనే ఆ పార్టీని ప్రజలు చీదరించుకుంటున్నారని విమర్శించారు. బీఆర్‌ఎస్ కాదు.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీయే మూసీలో మునగడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల్లో ఎవరిని కదిలించినా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తమవుతోందని, నిర్లక్ష్య పాలనతో కాంగ్రెసపార్టీ తనగొయ్యిని తానే తవ్వుకుంటోందని విమర్శించారు.

# రేవంత్.. నోరు అదుపులో పెట్టుకో
## సచివాలయంలో చర్చకు సవాల్



**శాసనసభ / హైదరాబాద్ :** గీదీ ఏంది? అంటరా? మీ స్థాయి ఎంత? మీ బతుకెంత?" అని సీఎం రేవంత్‌రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉట్టికి ఎగరలేనమ్మ ఆకాశానికి ఎగిరినట్లుగా రేవంత్ వైఖరి ఉందని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఎన్ని హామీలిచ్చారు? ఎన్ని అమలు చేశారు? అనే అంశాల మీద అబిడ్స్ చౌరస్తాలోనైనా, సచివాలయంలోనైనా చర్చకు రావాలని రేవంత్‌కు సవాల్ చేశారు. హామీల అమలను ప్రజాక్షేత్రంలో నిరూపిస్తే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొంటానని స్పష్టం చేశారు. మహారాష్ట్ర వెళ్లి రేవంత్, హామీల అమలుపై పచ్చి అబద్ధాలు చెప్పారని విమర్శించారు. మహి ళా సంఘాలకు పది లక్షల వడ్డీలేని రుణం ఇస్తామని హామీ ఇచ్చిన మీరు దానిని నిలబెట్టుకున్నారా? పెళ్లి చేసుకున్న ఆడ బిడ్డలకు తులం బంగారం ఇచ్చారా? బెల్ట్‌షాపులు రద్దుచేస్తామని హామీ ఇచ్చా రు? రద్దు చేశారా? అని నిలదీశారు. 8 నెలలుగా లగచర్లలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తుంటే రేవంత్ దాచిపెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఫార్మాసిటీ కోసం తమ భూములు ఇవ్వబోమని చెప్పిన రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని వారి భూ ములను గుంజుకునే ప్రయత్నం చేస్తూ రేవంత్ శాడిస్టులా వ్యవహరిస్తున్నరని మండిపడ్డారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈటల మాట్లాడారు. రేవంత్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో కిరాణ కొట్లు కూడా బెల్ట్‌షాపులుగా మారాయని ధ్వజమెత్తారు. పిల్లలు మద్యానికి బానిసలుగా మారుతుండటంతో తల్లిదండ్రులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారన్నారు. గుడి, బడి పక్కనే విచ్చలవిడిగా మద్యంషాపులకు అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. మూసీకి ఇరువైపులా విలువైనటువంటి భూములను లాక్కొని.. మల్టీనేషనల్ కంపెనీలకు ఇచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. కాగా ధైర్యం ఉంటే ఎన్ని హామీలు అమలు చేశారనేది సీఎం రేవంత్ చెప్పాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కాకులు పోయి గద్దలు వచ్చినట్లుగా కాంగ్రెస్ పాలన ఉందని మండిపడ్డారు.లగచర్ల ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు లగచర్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్(ఎన్‌హెచ్ ఆర్‌సీ)కు ఫిర్యాదు చేసినట్లు ఈటల తెలిపారు. కస్టడీలో పోలీసులు రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలు పెట్టారని పేర్కొన్నా రు. అధికార పార్టీ నేతలు, పోలీసుల చర్యలతో స్థానికులు భయాందోళనలో ఉన్నారన్నారు. కమిషన్, ఒక బృందాన్ని లగచర్లకు పంపించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. దీనిపై కమిషన్ కూడా సానుకూలంగా స్పందించిందని ఈటల తెలిపారు.

# గిరిజనుల కోసం పదేళ్ల పాలనలో ఏమి చేశారు



**శాసనసభ / హైదరాబాద్ :** కాంగ్రెస్ నేత, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన, కేటీఆర్ ఢిల్లీలో డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. గిరిజనుల కోసం పదేళ్ల పాలనలో ఏమి చేశారని ప్రశ్నించారు. లగచర్లలో ప్రజలు, రైతులను రెచ్చగొట్టింది కేటీఆర్ కాదా? అని ఆరోపించారు. గొడవలకు కారణం కేటీఆర్ అని తేలడంతో, నూతన డ్రామాలకు తెరలేపారని విమర్శించారు. రైతుల ముసుగులో బీఆర్‌ఎస్ నేతలు కలెక్టర్‌పై దాడి చేసిన ఘటనను ప్రస్తావిస్తూ, ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టడానికి పథకం ప్రకారం కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఇది సీఎం రేవంత్ రెడ్డిపై జరిగిన దాడి కాదని, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని స్పష్టం చేశారు. ప్రభుత్వంపై వ్యతిరేకత రాకపోవడంతో, ప్రజలను రెచ్చగొట్టేందుకు బీఆర్‌ఎస్ ప్రయత్నిస్తోందని మల్లు రవి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ప్రాజెక్టుల వల్లే రికార్డులు



**శాసనసభ / హైదరాబాద్ :** గతంలో కాంగ్రెస్ పాలకులు దూర దృష్టితో నిర్మించిన బహుళార్థక ప్రాజెక్టుల వల్లనే ఈనాడు రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి ధాన్యం ఉత్పత్తి సాధ్యమైందని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. కాళేశ్వరం వల్లనే తెలంగాణలో వరిసాగు పెరిగిందంటూ బీఆర్‌ఎస్ చేసిన ప్రచారం అబద్ధమని తేలిపోయిందని పేర్కొన్నారు. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ కుంగిపోయి నీటిని నిల్వ చేసే పరిస్థితి లేకున్నా.. ఎన్డీఎస్ సూచన మేరకు అన్నారం, సుందిళ్లలో నీటిని నిల్వ చేయకపోయినా ధాన్యం ఉత్పత్తి పెరిగిందన్నారు. ఆనాడు కాంగ్రెస్ పాలకులు.. కృష్ణానదిపై నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల, గోదావరిపై ఎస్సారెస్పీ, దేవాదుల తదితర ప్రాజెక్టులు నిర్మాణం చేసి రైతులకు సాగునీరు అందించిన ఫలితంగానే ఇది సాధ్యమైందన్నారు. టీపీసీసీ ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మంగళవారం ఇందిరాగాంధీ వ్యవసాయ ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన భట్టి విక్రమార్క.. ఆదర్శ రైతులు, శాస్త్రవేత్తలకు అవార్డులను ప్రదానం చేశారు. 'ఇండియా గుండె చప్పుడు ఇందిర' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా గాంధీభవన్‌లో ఆమె చిత్రపటానికి భట్టివిక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షురాలు గీతారెడ్డి తదితరులు నివాళు లర్పించారు. ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న భట్టివిక్రమార్క మాట్లాడుతూ.. భూ సంస్కరణల చట్టం తీసుకురావడం ద్వారా కొద్ది మంది చేతుల్లో ఉన్న లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి.. లక్షలాది మంది రైతులను తయారు చేసిన ఘనత దివంగత ప్రధాని ఇందిరాగాంధీకే దక్కుతుందన్నారు. ఆమె స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వం వ్యవసాయరంగానికి బడ్జెట్లో రూ.72 వేల కోట్లు కేటాయించిందన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ పాలకులు పంట నష్ట పరిహారం కూడా ఇవ్వలేదని, పంట బీమా పథకాన్ని అమలు చేయలేదని విమర్శించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులకు అసైన్ చేసిన భూములను లాక్కుని లేఅవుట్లు చేసి అమ్ముకున్న దుర్మార్గులు.. బీఆర్‌ఎస్ పాలకులని మండిపడ్డారు. ప్రస్తుతం వారు రైతుల గురించి మాట్లాడటం.. దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందని విమర్శించారు. భూ సేకరణ బాధితుల గురించి మాట్లాడే అర్హతే వారికి లేదన్నారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితోనే రాష్ట్రంలో కులగణన సర్వేను శాస్త్రీయంగా, నిబద్ధతతో నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. దేశ సమైక్యత, సమగ్రతలపై అవగాహన ఉన్నవాళ్లు, ఇందిరాగాంధీ జీవిత చరిత్ర తెలిసిన వాళ్లు ఆమెకు చేతులు ఎత్తి నమస్కరిస్తారే తప్ప.. ఆమె చరిత్రను వక్రమార్గంలో చూపే ప్రయత్నం చేయబోరన్నారు.ఇందిర హయాంలో ఎమర్జెన్సీ మీద సినిమా నిర్మాణంపై భట్టివిక్రమార్క ఈ మేరకు స్పందించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్ గౌడ్ మాట్లాడుతూ నెహ్రూ తర్వాత అంతటి ప్రాచుర్యం పొందిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ అన్నారు. అనేక ఒత్తిళ్లను తట్టుకుని భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు వంటి నిర్ణయాలను ధైర్యంగా తీసుకున్నారని కొనియాడారు. పదేళ్లలో బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి, పది నెలల ప్రజాప్రభుత్వం చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ బీఆర్‌ఎస్ నేతలకు సవాల్ విసిరారు. కాగా, గాంధీభవన్‌లో మంత్రితో ముఖాముఖి కార్యక్రమంలో గురువారం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క పాల్గొననున్నారు. ఉదయం 11 గంటల నుంచి ఒంటి గంట వరకు జరిగే ఈ కార్యక్రమం జరగనుంది.ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆమె చిత్రపటానికి నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పరిస్థితి రాకూడదనే ఈవీ పాలసీ: పొన్నం



**శాసనసభ / హైదరాబాద్:** దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్య తీవ్రత కారణంగా పాఠశాలలు మూసివేశారని, హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలో ఎక్కడా అలాంటి సమ స్యలు ఉత్పన్నం కాకుండా ముందు జాగ్రత్తగా ఎలక్ట్రిక్ వాహనా(ఈవీ)ల పాలసీ తీసుకువచ్చినట్టు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.కాలుష్యం వెదజల్లే వాహనాలను నియంత్రించేందుకు కఠినంగా వ్యవహరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు 15 సంవత్సరాలు దాటిన పాత మోటారు వాహనాలను స్వచ్ఛందంగా స్క్రాప్‌కు పంపాలని వాహనదారులకు సూచించారు. అలాగే ఎలక్ట్రిక్ వాహనాలను విస్తృతంగా వినియోగించేందుకు అనువుగా ఈవీ పాలసీ ఉందని ఆయన మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఖజానాకు నష్టం వచ్చినప్పటికీ మరో రెండేళ్ల వరకు ఈవీలపై రోడ్డు టాక్స్ రిజిస్ట్రేషన్ ఫీజు 100% మినహాయింపు ఇస్తున్నట్టు గుర్తుచేశారు.

# సెల్యూట్.. తీరని దుఃఖాన్ని దిగమింగుకుని ఔదార్యం చాటుకున్న కుటుంబం..!

శాసనసభ / హైదరాబాద్ : తాను మరణించి.. మరో నలుగురులోజీవించాడు ఓ వ్యక్తి.. తీరని దుఃఖంలోనూ ఆ కుటుంబం చూపిన ఔదార్యం అందరిలో స్ఫూర్తినిచ్చింది. స్వయంగా నివాళులర్పించి ఆ కుటుంబాన్ని ఓదార్చారు. మృతదేహానికి గౌరవ వందనం సమర్పించి.. కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రాన్ని అందించారు.తాను చనిపోతూ మరో నలుగురు ప్రాణాలు కాపాడారు విశాఖకు చెందిన వ్యక్తి. నవంబర్ 17వ తేదీన దువ్వాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వాసిరెడ్డి రామారావు అనే వ్యక్తి తలకు తీవ్ర గాయాలు కావడంతో స్పృహ కోల్పోయారు. దీనితో స్థానికులు ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. బ్రెయిన్‌లో తీవ్ర రక్తస్రావం అవుతుందని గుర్తించారు. అతన్ని రక్షించడానికి రెండు రోజుల పాటు వైద్యులు శ్రమించారు.అయినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడకపో వడంతో వైద్య బృందం బ్రెయిన్ డెడ్ గా ప్రకటించారు. ఆ తర్వాత అవయవదానంపై వైద్య బృందం వారి కుటుంబసభ్యులకు, బంధువులకు అవగాహన



కల్పించారు. అవయవ దానం చేసేందుకు కుటుంబ సభ్యులు అంగీకారం తెలపడంతో ఈ విషయాన్ని జీవన్ దాన్ ప్రతినిధులకు అందించారు. రామారావు శరీరంలోని ఊపిరితిత్తులు, గుండె, కిడ్నీలు, అవయవాలను సేకరించేందుకు అనుమతి జారీ చేశారు. సేకరించిన అవయవాలను జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం నలుగురికి కేటాయించారు. అవయవ దానం చేసేందుకు ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులనుఈ సందర్భంగా అభినందించారు. గౌరవ వందనం.. కుటుంబానికి ప్రశంసా పత్రం..నలుగురు జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన రామారావు మృతదేహానికి జిల్లా కలెక్టర్ హరేంధిర్ ప్రసాద్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 95 ప్రకారం రామారావు మృతదేహానికి గౌరవ వందనం చేస్తూ ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రం తోపాటు అంత్యక్రియలు నిమిత్తం పదివేల రూపాయలను కలెక్టర్ అందజేశారు.గ్రీన్ ఛానల్ తో అవయవాల తరలింపు..విజయవంతంగా అవయవాలను సేకరించి గ్రీన్ ఛానల్ ద్వారా అవయవాలు అత్యవసరంగా గమ్యస్థానాలకు చేర్చారు. దీంతో రామారావు చనిపోతూ మరో నలుగురు జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని మృతిని కుటుంబ సభ్యులు తెలిపారు. అవయవ దానంతో ప్రజల్లో అవగాహన పెరగాలని కోరుతున్నారు జీవన్ దాన్ కోఆర్డినేటర్ డాక్టర్ రాంబాబు.

## ఉచిత బస్సు పథకంపై విపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయి



శాసనసభ / హైదరాబాద్ : ఉచిత బస్సు పథకం తెలంగాణ మహిళలకు మరింత ఉపయోగకరంగా మారిందని మంత్రి సీతక్క చెప్పారు. మంగళవారం హనుమకొండలో జరిగిన ప్రజాపాలన విజయోత్సవ సభలో ఆమె ప్రసంగిస్తూ, ఈ పథకంపై విపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయనే ఆరోపణ చేశారు.మహిళల ప్రయాణానికి ఆర్టీసీ అద్దె బస్సులను కూడా వినియోగిస్తున్నామని, ఈ చర్య మహిళల ప్రయోజనాలకే సేవా నిమిత్తం అని స్పష్టం చేశారు.తాము అధికారంలోకి వచ్చాక మహిళలపై ఆర్థిక భారం పడకుండా ఉచిత బస్సు పథకం తీసుకొచ్చామని, అలాగే గ్యాస్ సిలిండర్లపై రాయితీ ఇవ్వడం ద్వారా ఆర్థిక భారం తగ్గించామన్న ఆమె, నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కూడా అందిస్తున్నామని తెలిపారు.అలాగే, రాష్ట్రంలోని 60 లక్షల మంది మహిళలను వ్యాపారులుగా మారుస్తామనే లక్ష్యంతో పని చేస్తున్నామని, 11 నెలల్లో 50 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చామని, రైతులకు 2 లక్షల రుణమాఫీ చేశామని వివరించారు. తెలంగాణలో బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అప్పుల కుప్పగా మార్చారని, తమ ప్రభుత్వం అప్పులను తీర్చుతూ అభివృద్ధి చేస్తుందని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం తీసుకున్న చర్యలు, సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికీ లాభం చేకూరుస్తున్నాయని, ఈ ప్రతిష్టిత పథకాలు ముఖ్యంగా మహిళల సాధికారత, సామర్థ్యాన్ని పెంచేందుకు నడిపిస్తున్నారని అన్నారు. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నేతలు, తమకు చెందిన ప్రభుత్వంపై కుట్రలు నడిపుతున్నారని, ముఖ్యంగా లగచర్లలో రైతులను రెచ్చగొట్టి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆమె తీవ్రంగా విమర్శించారు.

## బ్రెజిల్ అధ్యక్షుడు సిల్వాతో ప్రధాని మోడీ భేటీ.. ద్వైపాక్షిక సంబంధాలపై చర్చ

బ్రెజిల్‌లోని రియో డి జనిరోలో జరుగుతున్న జీ 20 సదస్సులో భారత ప్రధాని మోదీ పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన పలువురు దేశాధినేతలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తదితరులతో చర్చించిన విషయాలపై మోదీ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. నా స్నేహితుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌ను కలవడం ఎంతో సంతోషంగా ఉందని మోదీ పేర్కొన్నారు. భారత్, ఫ్రాన్స్‌లు అంతరిక్షం, ఇంధనం, ఏఐ వంటి ఇతర రంగాలలో సన్నిహితంగా పని చేయడంపై చర్చించామని రాసుకొచ్చారు. ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలను బలపరిచేందుకు పని చేస్తామని అన్నారు. అలాగే ఈ ఏడాది ప్రారంభంలో పారిస్ వేదికగా జరిగిన ఒలింపిక్స్‌ను సమర్థవంతంగా నిర్వహించారని మెక్రాన్‌ను ప్రశంసించినట్లు మోదీ తెలిపారు.బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో చర్చల విషయంపై రాబోయే కాలంలో సాంకేతికత, గ్రీన్ ఎనర్జీ, భద్రత, ఆవిష్కరణ వంటి రంగాల్లో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని వెల్లడించారు. వాణిజ్యంతో పాటు సాంస్కృతిక సంబంధాలను సైతం బలపరచాలని భావిస్తున్నట్లుగా మోదీ పేర్కొన్నారు. మరో వైపు ఇటలీ, యూకే, ఇండోనేషియా, నార్వే, పోర్చుగల్ సహా పలు దేశాధినేతలతో కూడా మోదీ భేటీ అయ్యారు.

## వరంగల్ అభివృద్ధి కోసం అద్భుతమైన మాస్టర్ ప్లాన్ రూపొందించాం

వరంగల్ చుట్టూ 3 విడతల్లో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. ఈ జిల్లాకు ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5,213 కోట్లు విడుదల చేసిందని ఆయన తెలిపారు. మామునూరు ఎయిర్ పోర్టు, ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన ఈ ప్రాజెక్టును అత్యంత త్వరలో పూర్తి చేయాలని నిర్ణయించామని ఆయన చెప్పారు. ఇందుకోసం భూసేకరణ నిమిత్తం రూ. 205 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది.మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. హైదరాబాద్ స్థాయిలో వరంగల్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. తాను 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో ముఖ్యమంత్రులను చూశానని, ఆలోటలో అభిమానించదగ్గ నాయకులు దివంగత వైఎస్ఆర్ ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి మాత్రమేనని ప్రశంసించారు. తన గతం గురించి ప్రస్తావిస్తూ, బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో పని చేసిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. అయితే, కేసీఆర్ వరంగల్‌కు ఇచ్చిన ఎన్నో హామీల్లో ఒక్కటీ కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. వరంగల్‌ను అభివృద్ధి చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి చూపిస్తున్న దీక్షను మెచ్చుకున్నారు.వరంగల్ కోసం దాదాపు రూ.5 వేల కోట్ల నిధులను కేటాయించడం ఆయన అభివృద్ధి పట్ల ఉన్న దృఢ నిశ్చయానికి నిదర్శనమని అన్నారు. అంతేకాకుండా, వరంగల్ ప్రజల కలలైన విమానాశ్రయం ప్రాజెక్టు కూడా త్వరలోనే సాకారమవుతుందని చెప్పారు. వరంగల్‌ను హైదరాబాద్ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు తాము ఎప్పుడూ కృషి చేస్తూనే ఉంటామని మంత్రి సురేఖ హామీ ఇచ్చారు.

## సీఎం రేవంత్ రెడ్డికి షాకిచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యే

శాసనసభ / హైదరాబాద్ : అధికారంలో ఉన్నా కూడా తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో విభేదాలు తీవ్రస్థాయిలో ఉన్నట్టు కనిపిస్తోంది. అధికారం ఉంది కదా అని కోపతాపాలు పక్కకుపెట్టి వెళ్తారనుకుంటే మరింత విభేదాలు ముదురుతున్నాయి. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పాత నాయకులు ఇంకా అసంతృప్తితోనే ఉన్నారు. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి పర్యటనకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు డుమ్మా కొడుతున్నారు. ఏడాది పాలన సంబరాల పేరిట చేస్తున్న హడావుడిలో ఓ ఎమ్మెల్యే గైర్హాజరయ్యారు. హన్మకొండలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న ప్రజాపాలన విజయోత్స వ సభకు కాంగ్రెస్ నేత, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గైర్హాజరయ్యారు. ఈ సభ హన్మకొండ పట్టణంలో మాధవరెడ్డి నివాసానికి దగ్గరలోనే జరిగింది. గత కొంతకాలంగా పార్టీ నేతలు నగరానికి వచ్చినప్పుడు ఆయన దూరంగా ఉంటున్నారు.



గతంలో కూడా రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనలకు దూరంగా ఉన్నారు.అంతేకాదు.. మొన్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జిల్లాకు వచ్చినా కలవలేదు. దీంతో ఆయన తీరుపై కాంగ్రెస్ శ్రేణులు అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ఈ రోజు జరిగిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంతా పాల్గొనడం విశేషం.

## రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలి

రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలి : ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చడమే తమ కర్తవ్యం : "ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకుని దీవించారు. మమ్మల్ని దీవించి పదవులు ఇచ్చిన మిమ్మల్ని ఆదుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. గత ప్రభుత్వంలో కొన్నేళ్లపాటు మహిళా మంత్రి కూడా ఉండలేదు. ఇందిరమ్మరాజ్యంలో మాత్రం ఇద్దరు మహిళా మంత్రులు ఉన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చేందుకు కార్యాచరణ చేపట్టాం. కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లపాటు మనసొప్పలేదు. తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తం చేయటంలో కాళోజీ పాత్ర ఎంతో ఉంది. ఎంతో పట్టుదలతో కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేశాం. వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జి మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులు సాధించుకున్నారు." అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.రూ.2 లక్షలలోపు రుణమాఫీని మాఫీ చేస్తాం : మహిళలపై సిలిండర్, విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ బస్సు ఛార్జీల ఆర్థిక భారం తగ్గించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు మిగులుతున్న డబ్బులను పిల్లల చదువులకు ఖర్చు చేసుకుంటున్నారని హర్షించారు. మాట ఇచ్చిన ప్రకారం ఆగస్టు 15లోపు రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. వరంగల్ గడ్డ నుంచే మరోసారి మాట ఇస్తున్నామని.. రూ.2 లక్షలలోపు రుణమాఫీ రైతులందరికీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ వర్తించలేదన్నారు. సమస్య పరిష్కరించి అందరికీ రుణమాఫీ పూర్తి చేస్తామని తెలిపారు. కేసీఆర్ మాట ఇచ్చి పదేళ్లలో కూడా రుణమాఫీ పూర్తి చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం మాత్రం ఆర్నెళ్లలోనే రుణమాఫీకి రూ.18 వేల కోట్లు కేటాయించిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు."రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలి. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడవా? అధికారం ఇస్తే దోచుకోవటం.. ఓడిస్తే ఫామ్‌హౌజ్‌లో దాచుకోవటం. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావటం లేదు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదు. మూడుసార్లు అధికారం దక్కపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రజల కోసం సూచనలు ఎందుకు చేయట్లేదు. తెలంగాణను వ్యతిరేకించిన, అవమానించిన మోదీకి కిషన్‌రెడ్డి ఊడిగం చేస్తున్నారు. గుజరాత్‌లో సబర్మతి సుందరీకరణను సమర్థించి.. మూసీని ఎందుకు వ్యతిరేకిస్తున్నారు." కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించిన సీఎం : అంతకుముందు హనుమకొండలో కాళోజీ కళాక్షేత్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. కాళోజీ కళాక్షేత్రంలో ఫొటో ప్రదర్శనను సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, మంత్రులు తిలకించారు. కాళోజీ జీవిత విశేషాలు తెలిపేలా కళాక్షేత్రంలో ఫొటో గ్యాలరీని ఏర్పాటు చేశారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు సీఎం ప్రారంభించారు. అంతకు ముందు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో హనుమకొండకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క ఘనస్వాగతం పలికారు. కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించిన అనంతరం, హనుమకొండలో ప్రజా పాలన – ప్రజా విజయోత్సవ సభలో పాల్గొన్నారు. ఈ సభలో ఉపముఖ్యమంత్రి భట్టి

## కాంగ్రెస్ సంబురాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు.. రేవంత్ రెడ్డిపై మండిపడ్డ ఈటల రాజేందర్

కాంగ్రెస్ పార్టీ సంబురాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని మెజార్టీ ప్రజలు చెబుతున్నారని ఈటల తెలిపారు.హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో ఇచ్చిన హామీల చర్చపై రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నాను. నీ హామీల అమలుపై చర్చకు మోదీ ఎందుకు..? ఇక్కడ మేము ఉన్నాం. రేవంత్ ఎక్కడ చర్చకు రావాలో చెప్పు మేము సిద్దంగా ఉన్నాం. నీ ఆరు గ్యారంటీలే కాదు 420 హామీలపై చర్చిద్దాం అని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఫార్మా సిటీ రద్దు చేసి.. రైతులకు తిరిగి భూమి ఇస్తామని చెప్పారు. ఫోర్త్ సిటీ పేరుతో 14 వేల ఎకరాలకు తోడుగా మరో 16 వేలు సేకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. అక్రమంగా రైతుల భూములు లాక్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కొడంగల్‌లో రైతులు భూమి ఇవ్వలేమని కాళ్ళు మొక్కినా బెదిరించి సేకరించే ప్రయత్నం చేస్తున్నారు. స్వయంగా కలెక్టర్ నాపై దాడి జరగలేదని చెప్పారు. లగచర్ల చుట్టూ పక్కల గ్రామాలకు మాత్రమే సమస్య కాదు..ప్రతీ రైతు రేపటి రోజున మాకు సమస్య వస్తుందని భయపడుతున్నారని ఈటల రాజేందర్ తెలిపారు.రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. రైతులు నక్సలైట్లు కాదు.. వేరే వాళ్ళ భూములు అడగడం లేదు.. రేవంత్ రెడ్డిది మా కొడంగల్ కాకపోయినా గెలిపిస్తే మమల్ని హింసిస్తున్నారని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశాం.. కానీ రేవంత్ రెడ్డిలా ప్రజలను ఇంతగా ఎవరు హింసించలేదు. మూసీ పక్కన ఉన్న భూములను లాక్కొని.. కార్పొరేట్ కంపెనీలకు ఇచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారు. ఒకవైపుహైడ్రా కూల్చివేతలు..మరోవైపు లగచర్లలాంటి ఘటనలు జరుగుతుండగా ఇంకోవైపు ప్రభుత్వం సంబరాలు చేసుకోవడం సరికాదని ఈటల రాజేందర్ మండిపడ్డారు.ఏ వర్గాన్ని వదలకుండా అన్ని వర్గాల ప్రజలను రేవంత్ మోసం చేశాడు. నిరుద్యోగ భృతి ఏమైంది..? ఆర్టీసీ కార్మికులకు ఇస్తామని చెప్పిన రెండు పెండింగ్ పీఆర్సీలు ఎందుకు ఇవ్వడం లేదు..? కడుపు నొప్పి వస్తే టాబ్లెట్ దొరకదు.. కానీ కిరాణా కొట్టులో మాత్రం లిక్కర్ దొరుకుతుంది. హామీలు నెరవేర్చకుండా..ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ మంత్రులే అంటున్నారు. రేవంత్ రెడ్డి భూమి మీదకు వచ్చి మాట్లాడాలని రాజేందర్ విమర్శించారు.

( మొదటి పేజీ తరువాయి )

## ఖబడ్దార్ రేవంత్ రెడ్డీ... రాకెట్ వేగంతో తిరిగి వస్తా: లగచర్ల నిందితుడు సురేశ్

ఖబడ్దార్ రేవంత్ రెడ్డీ... మళ్లీ రాకెట్ వేగంతో తిరిగి వస్తానని లగచర్ల ఘటన కీలక నిందితుడు సురేశ్ అన్నాడు. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఇటీవల కలెక్టర్, అధికారులపై రైతులు దాడి చేసిన వార్త సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో పోలీసులు పలువురు నిందితులను అరెస్ట్ చేశారు. ఘటన జరిగిన నాటి నుంచి సురేశ్ పరారీలో ఉన్నాడు. అతను ఈ రోజు పోలీసుల ఎదుట లొంగిపోయాడు.పోలీసులు అతనిని స్టేషన్‌లోకి తీసుకువెళుతున్న సమయంలో మీడియా అతనిని కొద్ది దూరం వెంబడించింది. అతను మీడియాతో మాట్లాడే ప్రయత్నం చేయడంతో ఓ పోలీస్ అతనిని లోనికి లాక్కెళ్లాడు. పోలీస్ లోనికి లాక్కెళుతున్న సమయంలోనూ అతను వెనక్కి తిరిగి... "నేను ప్రశ్నించే గొంతుకను... మళ్లీ రాకెట్ వేగంతో తిరిగి వస్తా... రైతుల పక్షాన మళ్లీ పోరాడుతాను... ఖబడ్దార్ రేవంత్ రెడ్డీ" అన్నాడు.

## ఎస్ఐపీబీలో రూ.85,083 కోట్ల పెట్టుబడులకు మార్గం సుగమం

నిరుద్యోగులకు 33,966 ఉద్యోగాల కల్పనకు అనుమతిస్తూ నిర్ణయం తీసకున్నారు. 10 కంపెనీలు పెట్టుబడులకు ముందుకు రాగా వాటిలో ప్రధానంగా ఆర్సిలర్ మిట్టల్ నిప్పన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.61,780 కోట్ల పెట్టుబడితో 2029 నాటికి 21 వేల మందికి ఉపాధి కల్పించనుంది. కల్యాణి స్ట్రాటెజీ సిస్టమ్స్ లిమిటెడ్ రూ.1,430 కోట్ల పెట్టుబడితో 565 మందికి ఉపాధి కల్పించనుంది. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.5,001 కోట్ల పెట్టుబడితో 1495 మందికి ఉపాధి లభించనుంది. టాఫే ఫరేషియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ 76 కోట్ల పెట్టుబడితో 250 ఉద్యోగాలు లభించనున్నాయి.ఫిలిప్స్ కార్బన్ బ్లాక్ లిమిటెడ్ రూ3,798 కోట్ల పెట్టుబడితో 200 మందికి ఉపాధి లభించనుంది. ఆజాద్ ఇండియా మొబిలిటీ లిమిటెడ్ రూ.1,046 కోట్ల పెట్టుబడితో 2,381 మందికి ఉద్యోగాలు దొరకనున్నాయి. డల్లాస్ టెక్నాలజీ రూ.50 కోట్లు పెట్టుబడి పెడుతుండగా%ొ% 2వేల మందికి ఉపాధి కలగనుంది. గ్రీన్‌కో ఏపీ01 సోలార్ రూ.2వేల కోట్లు పెట్టుబడి పెడుతుండగా.. 1725 మందికి ఉపాధి లభించనుంది. ఆస్తా గ్రీన్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా లిమిటెడ్ రూ.8,240 కోట్లు పెట్టుబడి(4వేల ఉద్యోగాలు), ఎకొరెన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,662 కోట్ల పెట్టబడితో 350 మందికి ఉపాధి కలగనుంది. ఉద్యోగాల సంఖ్య మేరకు,ఇటీవల ప్రకటించిన ఏపీ పారిశ్రామిక పాలసీకి అనుగుణంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలని సమావేశంలో సీఎం చంద్రబాబు నిర్ణయించారు.

## అధికారం శాశ్వతం కాదు: విడదల రజని

75 ఏళ్ల కోటిరెడ్డి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తే ఆయనపై అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపారని రజని అన్నారు. అధికారులను కోటిరెడ్డి కొట్టినట్టు, కులం పేరుతో దూషించినట్టు అక్రమ కేసులు పెట్టారని విమర్శించారు. ఒక నాయకుడు ఫోన్ చేస్తే అక్రమ కేసు బనాయించారని దుయ్యబట్టారు. అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని రాజకీయ నాయకులు, పోలీసులు గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. పక్కా పథకం ప్రకారం వైసీపీ నేతలను జైలుకు పంపుతున్నారని అన్నారు.రాష్ట్రంలో ప్రతిరోజు ఎక్కడో ఒక చోట మహిళలపై దారుణాలు జరుగుతున్నాయని రజని చెప్పారు. మహిళలపై జరుగుతున్న దాడులపై దృష్టి పెట్టకుండా వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులను లక్ష్యంగా చేసుకున్నారని మండిపడ్డారు.

## వచ్చే పదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల మేర వడ్డీ లేని రుణాలిస్తాం

మహిళ వడ్డీ లేని రుణాలు ఇవ్వాలనే ఆలోచనలో అన్ని ఆ నాటి ఇందిరమ్మ ప్రభుత్వం లో తెచ్చినవే.. అలాంటి సంక్షేమ పథకాలను టి ఆర్ ఎస్ ప్రభుత్వం తీసేసిందని ఆయన మండిపడ్డారు. మహిళ సంఘాలకు రుణాలు ఇవ్వడమే కాదు వాటి తో వ్యాపారం చేసిన మహిళ సంఘాలను బలోపేతం చేసే ఆలోచనలు చేస్తోందని, మహిళ సంఘాలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను పెట్టి ఆ విద్యుత్తును రాష్ట్ర ప్రభుత్వం కొని వారికి లాభాలు వచ్చే లా ఆలోచనలు చేసిన ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన అన్నారు. ఇది మహిళ ప్రభుత్వం.. మేము ఇచ్చింది చూసుకోండి అని ఆయన అన్నారు. మేము ఇచ్చింది చూస్తే కొందరికి కళ్ళు తిరుగుతున్నాయన్నారు.అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఏమీ చేయకపోవడం ప్రతిపక్షాల ఆరోపణగా ఉండగా, తాము మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నామని భట్టి విక్రమార్క అన్నారు. గత సీఎం కేసీఆర్‌ను విమర్శిస్తూ, వరంగల్ జిల్లాలో ఆయన ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం పై సెటైర్ వేశారు. "కేసీఆర్ కుర్చీవేసి కాలనీ కట్టిస్తానని చెప్పి, దావత్ ఇవ్వాలనిచ్చినా ఆయన కనిపించలేదు" అని భట్టి విక్రమార్క అన్నారు. కాగా, తమ ప్రభుత్వం వరంగల్‌లో కాళోజీ కళాక్షేత్రాన్ని ఆరు నెలల్లోనే పూర్తి చేసి ప్రారంభించిందని, కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తున్నామని చెప్పారు.

### చేతగానోనికి మాటలెక్కువ.. చేవలేనోనికి బూతులెక్కువ.. రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన కాంగ్రెస్ సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు.చేతగానోనికి మాటలెక్కువ.. చేవలేనోనికి బూతులెక్కువ అన్నట్లు రేవంత్ రెడ్డి పరిస్థితి ఉందని హరీశ్‌రావు విమర్శించారు.పదకొండు నెలల పాలనలో ఆయన నోటి నుండి బూతులు తప్ప నీతులు రాలేదు. కాంగ్రెస్ విజయోత్సవ సభ అని పేరు పెట్టుకొని చేసిందేమీ లేక, చెప్పుకోవడానికి ఏమీ లేక ఎప్పటి లాగే పిచ్చి మాటలు వదిలిండు. ఇక నువ్వు ఎంత గింజుకున్నా లాభం లేదు. అశోక్ నగర్ నుంచి లగచర్ల దాకా, రైతుల నుండి లంబాడి బిడ్డల దాకా నువ్వు చేసిన ఘోరాలు సమసిపోవు. తెలంగాణ ప్రజలు మరిచిపోరు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి.. నువ్వు కేసీఆర్.. కేసీఆర్ అంటూ కేసీఆర్ గారి నామస్మరణ చేసినంత మాత్రాన నీ పాపం పోదు. కేసీఆర్ గారి వంటి గొప్ప వ్యక్తి జీవితంలో అర్థం కాడు. తొక్కుకుంటూ తొక్కుకుంటూ వచ్చానని గప్పాలు కొడుతున్నవు. అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ నాయకులను తొక్కినవు. షార్ట్ కట్‌లో అధికారం చేజిక్కించుకొని ప్రజలను తొక్కుతున్నవు. నీ వదురుబోతు తనంతో రాష్ట్రానికి ఒరిగేది ఏమీ లేదు. నీ దుర్భాషను ప్రజల విచక్షణకే వదిలేస్తున్నాం అని హరీశ్‌రావు అన్నారు.

శాసనసభ





# అందానికి ఆనవాలు
## ఆషికా రంగనాథ్!

ఒకప్పుడు తెలుగు తెరపై బాలీవుడ్ భామల జోరు ఎక్కువగా కనిపించేది. ఆ తరువాత కాలంలో తమిళ... మలయాళ బ్యూటీల సందడి పెరుగుతూ వెళ్లింది. ఇక ఈ మధ్య కాలంలో కన్నడ సీమ నుంచి టాలీవుడ్ కి పరిచయమనవుతున్న అందగత్తెల సంఖ్య కూడా పెరుగుతూ పోతోంది. అలా కన్నడ నుంచి తెలుగు తెరపైకి వచ్చిన భామలలో ఆషికా రంగనాథ్ కూడా కనిపిస్తుంది.తెలుగులో నిన్నమొన్నటి వరకూ అటు పూజ హెగ్డే... రష్మిక... కీర్తి సురేశ్ హవా కొనసాగుతూ ఉండగా, ఇటు కృతి శెట్టి... శ్రీలీల తమ దూకుడు చూపుతూ వచ్చారు. ఈ రెండు వైపుల నుంచి అనుకోకుండానే ఒక చిన్నపాటి గ్యాప్ వచ్చింది. ఈ గ్యాపులోనే ఆషికా రంగనాథ్ పరిచయమైంది. 'అమిగోస్' సినిమాతో అడుగుపెట్టిన ఆషికా, ఆ తరువాత 'నా సామిరంగ'లోను అలరించింది. నిజం చెప్పాలంటే 'నా సామిరంగ' సినిమాకి ఆమె గ్లామర్ ప్రధానమైన ఆకర్షణగా నిలిచింది.ఆషికా రంగనాథ్... నాజూకుదనానికి కేరాఫ్ అడ్రెస్ గా కనిపిస్తుంది. చక్కని కనుముక్కుతీరుతో తాజా చందమామలా అనిపిస్తుంది. దివ్యభారతి తరువాత ఆ స్థాయి ఆకర్షణ కలిగిన బ్యూటీగా మార్కులు కొట్టేసింది. చీరకట్టులోను... మోడ్రన్ డ్రెస్ లలోను ఆమెకి వంకబెట్టాల్సిన అవసరం లేదనేది యూత్ టాక్. అలాంటి ఈ ముద్దుగుమ్మ కెరియర్ ఆరంభంలోనే సీనియర్ స్టార్ జోడీగా చేయడం వలన, ఆమె యంగ్ హీరోల సరసన చేసే ఛాన్స్ పోగొట్టుకుందనే విమర్శలు కూడా వినిపించాయి. సీనియర్ స్టార్స్ సరసన మెరిసినా, ఆమె టాలీవుడ్ లో బిజీ కావడం ఖాయమనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినవారూ ఉన్నారు. కారణమేదైనా ఆశించిన స్థాయిలో ఆషికా దూసుకెళ్లడం లేదనే చెప్పాలి. ప్రస్తుతం తెలుగులో 'విశ్వంభర' చేస్తున్నా అది ప్రధాన కథానాయిక పాత్ర కాదు. ఇక తమిళంలో సిద్ధార్థ్ జోడీగా చేసిన 'మిస్ యూ' ఈ నెల 29న విడుదల కానుంది. కార్తీ సరసన చేస్తున్న 'సర్దార్ 2' సెట్స్ పై ఉంది.

## టాలీవుడ్‌లో తొలిసారి.. ఈవెంట్‌లో 'దేవకీ నందన వాసుదేవ' ప్రదర్శన.. ఎన్ని నిమిషాలంటే?



సినిమాని రూపొందించడం ఒకెత్తైతే.. దానిపై ప్రేక్షకుల దృష్టి పడేలా చేయడం మరో ఎత్తు.టీజర్,ట్రైలర్లు ఆ ఆలోచనల్లోంచి పుట్టుకొచ్చినవే.వీటితో ఆగిపోకుండా..కొన్ని చిత్ర బృందాలు తమ సృజనాత్మకతను వెలికితీస్తుంటాయి. మీమ్స్, స్పూఫ్ వీడియోలు.. ఇలా ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ తమ సినిమాని ప్రమోట్ చేసేందుకు ఆసక్తి చూపిస్తుంటాయి. 'దేవకీ నందన వాసుదేవ' బృందం మరో అడుగు ముందేసింది. మరికొన్ని గంటల్లో ప్రారంభం కానున్న ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తొలి 5 నిమిషాల చిత్రాన్ని ప్రదర్శించనున్నట్టు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది.ఇలా చేయడం టాలీవుడ్‌లో ఇదే తొలిసారి.గల్లా జయదేవ్ కుమారుడు,మహేశ్‌బాబు మేనల్లుడు అశోక్ హీరోగా నటించిన చిత్రమిది.తెలుగమ్మాయి,మిస్ ఇండియా మానస వారణాసి ఈ సినిమాతో తెరంగేట్రం చేస్తున్నారు.'హనుమాన్' ఫేమ్ ప్రశాంత్ వర్మ రాసిన కథతో దర్శకుడు అర్జున్ జంధ్యాల ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు.ఇందులో ఆధ్యాత్మిక, వాణిజ్యాంశాలతోపాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉన్నాయి.ఈ నెల 22న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ఈవెంట్‌కు నమ్రతా శిరోద్కర్,హీరో సుధీర్‌బాబు,దర్శకులు బోయపాటి శ్రీను,అజయ్ భూపతి,నిర్మాత దిల్ రాజు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

## ఏపీ పోలీసుల విచారణకు గైర్హాజరైన రామ్‌గోపాల్ వర్మ



వివాదాస్పద దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ (ఆర్జీవీ) ఏపీ పోలీసుల విచారణకు గైర్హాజరయ్యారు. తనకు 4 రోజుల సమయం కావాలంటూ వాట్సప్‌లో ఒంగోలు పోలీసులకు సమాచారం పంపారు.చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్‌పై అసభ్య పోస్టులు పెట్టడంతో ఆయనపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. నేడు ఒంగోలు సీఐ కార్యాలయంలో విచారణకు ఆర్జీవీ హాజరుకావాల్సి ఉండగా.. సమయం కావాలంటూ ఆయన సమాచారం పంపారు.సార్వత్రిక ఎన్నికలకు ముందు 'వ్యూహం' సినిమా ప్రమోషన్ సమయంలో తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వ్యక్తిత్వాలను కించపరిచేలా సామాజిక మాధ్యమం వేదికగా రామ్‌గోపాల్ వర్మ పోస్టులు పెట్టారంటూ ప్రకాశం జిల్లా మద్దిపాడు మండల తెదేపా ప్రధాన కార్యదర్శి రామలింగయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాని ఆధారంగా అక్కడి పోలీసులు వర్మపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ కేసులో అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలంటూ ఆర్జీవీ హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు చుక్కెదురైంది. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించలేమని స్పష్టం చేసింది.


## అలాంటి వ్యక్తే మహిళకు ఆత్మీయుడు..
## మెన్స్ డే రోజు మహేశ్ స్పెషల్ పోస్ట్



సామాజిక కార్యక్రమాల్లో స్టార్ హీరో మహేశ్ బాబు ఎప్పుడూ ముందుంటారు.ఇప్పుడు లింగ సమానత్వం పై ప్రచారంలో ఆయన భాగమయ్యారు. మహిళలపై అత్యాచారాలు, వివక్షకు వ్యతిరేకంగా నిలవడం, లింగ సమానత్వం కోసం ఏర్పాటుచేసిన 'మార్ద్'అనే సామాజిక కార్యక్రమంలో మహేశ్ బాబు భాగస్వామి అయ్యారు.ఈ ప్రచారంలో భాగంగా ఫర్హాన్ అక్తర్ తండ్రి, రచయిత జావేద్ అక్తర్ హిందీలో రాసిన కవిత తెలుగు వర్షన్‌ను మహేశ్ పాడారు.తాను మార్ద్‌లో భాగమైనట్లు తెలుపుతూ పోస్ట్ పెట్టారు. 'గౌరవం, సానుభూతి మనిషికి ఉండాల్సిన నిజమైన లక్షణాలు. సమానత్వం కోసం నిలబడండి.ప్రతి పనిలోనూ దయను చూసేవాడు అసలైన పురుషుడు. ఈ అంతర్జాతీయ పురుషుల దినోత్సవం నాడు నాతో పాటు మీరూ మార్ద్‌లో చేరండి'అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అనేకమంది మహిళలపై అత్యాచారాలు,హత్యలు జరుగుతున్న నేపథ్యంలో ఫర్హాన్ అక్తర్ లింగ అసమానతకు, నేరాలకు వ్యతిరేకంగా ఈ మార్ద్ ప్రచారాన్ని ప్రారంభిం చారు. తన భావాలన్నింటినీ ఓ కవితగా మార్చి ప్రచారం చేస్తున్నారు. ఆ కవితనే మహేశ్ తెలుగులో వినిపించారు."ఎవరి ప్రవర్తన మంచిగా ఉంటుందో.. ఎవరికి ఆడవారంటే గౌరవం ఉంటుందో..ఎవరు మహిళల శరీరానికి, ఆత్మకు విలువనిస్తూ..వారిఆత్మగౌరవానికితోడుగా నిలుస్తారో.. ఎవరు మగువ కూడా మనిషేనని ఒక్క క్షణం కూడా మర్చిపోరో.స్త్రీకి గుర్తింపు ఉండాలని ఎవరు మనస్ఫూర్తిగా అనుకుంటారో..ఎవరు పక్కన ఉంటే మహిళ ధైర్యంగా ఉంటుందో.అలాంటి వాడు స్త్రీకి నిజమైన స్నేహితుడు. సహచరుడు, ఆత్మీయుడు.ఇక మహేశ్‌తో పాటు క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్, యువరాజ్ సింగ్, నటుడు ఫర్హాన్ అక్తర్, గాయకుడు షాన్ ఈ ప్రచారంలో భాగమయ్యారు. వారంతా ఒక్కో భాషలో ఈ కవితను వినిపించారు. ఈ ప్రచారంలో భాగంగా ఫర్హాన్ అక్తర్ చెప్పిన మాటలు కూడా అందరినీ ఆకర్షిస్తున్నాయి.'నేను అద్దంలో చూసుకున్న ప్రతిసారీ.. మా అమ్మ, సోదరి, భార్య, కుమార్తె గర్వంగా 'ఈయన మా మనిషి' అని చెప్పుకొనే ఓ వ్యక్తిగా కనబడాలి' అని ఫర్హాన్ పేర్కొన్నారు.

## 'పుష్ప2' మరో రికార్డు.. ప్రీసేల్ బుకింగ్స్‌లో పుష్పరాజ్ హవా

'పుష్ప: ది రూల్' విడుదలకు ముందే రోజుకో రికార్డును తన ఖాతాలో వేసుకుంటోంది. ఇప్పటికే దీని ట్రైలర్ పలు రికార్డులు నెలకొల్పగా..తాజాగా ప్రీసేల్ బుకింగ్స్‌లో మరో ఘనత సాధించింది. ఓవర్సీస్‌లో అత్యంత వేగంగా 'పుష్ప2' వన్ మిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరింది.సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబవుతోన్న ఈ చిత్రం కోసం అంతర్జాతీయ ప్రేక్షకులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. డిసెంబర్ 5న వరల్డ్ వైడ్‌గా విడుదల కానుంది. ఓవర్సీస్‌లో ఒకరోజు ముందుగా డిసెంబర్4న ప్రేక్షకుల ముందుకురానుంది. దీంతో ఓవర్సీస్‌లో ప్రీసేల్ బుకింగ్‌లో మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరుకుంది. అమెరికన్ బాక్సాఫీస్‌లో అత్యంత వేగంగా టికెట్ల ప్రీసేల్ ద్వారానే వన్ మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరిన సినిమాగా 'పుష్ప2' నిలిచింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టింది. 'మరో రోజు.. మరో రికార్డుతో చరిత్ర సృష్టించాడు. బాక్సాఫీస్ వద్ద పుష్పరాజ్ హవా కొనసాగుతూనే ఉంటుంది' అంటూ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. దీంతో బన్నీ అభిమానులు సంబరపడుతున్నారు. సినిమా రిలీజ్ అయ్యాక మరిన్ని రికార్డులు ఖాయం అంటూ కామెంట్స్ పెడుతున్నారు.




## మహిళల ఆసియా ఛాంపియన్స్ హాకీ ట్రోఫీ.. ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్




మహిళల ఆసియా ఛాంపియన్స్ హాకీ ట్రోఫీలో భారత్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. బిహార్‌లోని రాజ్‌గిర్ వేదికగా జపాన్‌తో జరిగిన సెమీఫైనల్‌లో 2-0 తేడాతో జయకేతనం ఎగురవేసింది.లీగ్ దశలో వరుస విజయాలతో అజేయంగా ముందడుగు వేసిన సలీమా బృందం.. సెమీ ఫైనల్‌లోనూ అదే దూకుడు కనబరిచింది.తొలి 3 క్వార్టర్స్‌లో ఇరు జట్ల మధ్య మ్యాచ్ నువ్వా నేనా అన్నంతగా సాగింది. ఇరు జట్లూ ఒక్క గోల్ కూడా చేయలేకపోయాయి. అయితే, ఉత్కంఠగా సాగిన నాలుగో క్వార్టర్‌లో ఒత్తిడిని చిత్తు చేస్తూ భారత్ మహిళల బృందం 2 గోల్స్ వేసింది. ఇండియన్ వైస్ కెప్టెన్ నవీనీత్ కౌర్ తొలి గోల్ చేయగా.. లాల్‌రెమ్సియామి రెండో గోల్ చేసింది.మరోవైపు మంగళవారం ఉదయం చైనా, మలేసియా జట్ల మధ్య జరిగిన తొలి సెమీఫైనల్‌లో 3-1 తేడాతో డ్రాగన్ జట్టు విజయం సాధించింది. దీంతో బుధవారం జరగబోయే ఫైనల్ పోరులో చైనా, భారత్ జట్లు తలపడనున్నాయి.

## ఐపీఎల్ మెగా వేలం.. ఢిల్లీ ఫ్రాంచైజీని వీడటంపై స్పందించిన రిషభ్ పంత్



ఐపీఎల్ మెగా వేలాన్ని నవంబర్ 24, 25వ తేదీల్లో జెడ్డా (సౌదీ అరేబియా)లో నిర్వహించనున్నారు. నవంబర్ 24న భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటల నుంచి వేలం ప్రక్రియ ప్రారంభం కానుంది.ఈ మెగా వేలంలో అందరి దృష్టి రిషభ్ పంత్ పైనే ఉంది. అత్యధిక ధర అతడికే దక్కుతుందని ఊహాగానాలు వస్తున్నాయి. పంజాబ్, సీఎస్కే, ఆర్సీబీ జట్లు అతడిని తీసుకోవడానికి భారీ మొత్తం వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలుస్తోంది. ఢిల్లీ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తించిన పంత్‌ను ఆ జట్టు రిటైన్ చేసుకోలేదు.ఈనేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ పంత్‌ను ఢిల్లీ రిటైన్ చేసుకోకపోవడానికి గల కారణాలను స్టార్‌స్పోర్ట్స్ నిర్వహించిన కార్యక్రమంలో విశ్లేషించాడు. రిటెన్షన్ ఫీజులో విషయంలో పంత్ ఫ్రాంఛైజీతో విభేదించి ఉండొచ్చని గావస్కర్ పేర్కొన్నారు. దీనిపై రిషభ్ పంత్ సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. ఢిల్లీ ఫ్రాంఛైజీని వీడటానికి డబ్బుతో సంబంధం లేదని పేర్కొన్నాడు. 'నా రిటెన్షన్ అంశం డబ్బుతో ముడిపడి లేదని నేను కచ్చితంగా చెప్పగలను' అని గావస్కర్ మాట్లాడిన వీడియోకు పంత్ ఎక్స్ (ట్విటర్) వేదికగా స్పందించాడు.అయితే, పంత్‌ను తిరిగి దక్కించుకోవడానికి ఢిల్లీ ప్రయత్నిస్తుందని సునీల్ గావస్కర్ పేర్కొన్నాడు. "ఢిల్లీ కచ్చితంగా రిషభ్ పంత్‌ను జట్టులోకి (మెగా వేలంలో) తీసుకురావాలని కోరుకుంటుంది. కొన్నిసార్లు ఒక ఆటగాడిని రిటైన్ చేయాలనుకున్నప్పుడు ఆశించిన ఫీజుల గురించి ప్లేయర్, ఫ్రాంఛైజీల మధ్య చర్చ జరుగుతుంది. రిటైన్ అయిన కొంతమంది ఆటగాళ్లకు ఫ్రాంఛైజీలు మొదటి రిటెన్షన్ రుసుము కంటే ఎక్కువ చెల్లించారు. నాకు తెలిసి పంత్‌ను ఢిల్లీ తిరిగి దక్కించుకుంటుంది. ఎందుకంటే వారికి కెప్టెన్ కావాలి. పంత్ తమ జట్టులో లేకుంటే వారు కొత్త కెప్టెన్ కోసం అన్వేషించాలి" అని సునీల్ గావస్కర్ వివరించాడు.

## ఊరించి..ఆఖర్లో దూరమై ! కోట్లాది గుండెలు పగిలిన రోజు..



భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించిన సంగతి తెలిసిందే.టీమ్ఇండియా అద్భుతమైన ఆటతీరుతో వరుసగా పది మ్యాచ్‌లు గెలిచి ఫైనల్‌కు చేరింది. సెమీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను 70 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించిన రోహిత్ సేన.. టైటిల్ పోరులో తడబడింది. ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్‌లో భారత్ ఓటమి పాలైంది. లీగ్ దశలో కంగారూలను కంగు తినిపించిన టీమ్ఇండియా ఫైనల్‌లో భారీ అంచనాలతో బరిలోకి దిగింది. కానీ, అక్కడ ఒత్తిడికి లోనై టైటిల్‌ను చేజార్చుకుంది. ఈ ఓటమితో కోట్లాదిమంది భారతీయుల గుండెలు బరువెక్కాయి. భారత క్రీడాభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసిన ఈ మ్యాచ్ జరిగి సరిగ్గా నేటికి ఏడాది.ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిపోవడం టీమ్ఇండియాకు మైనస్‌గా మారింది. టాస్ గెలిచిన కంగారూలు టీమ్ఇండియాను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. తొలుత భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 240 పరుగులకు ఆలౌటైంది. రోహిత్ శర్మ (47), విరాట్ కోహ్లి (54), కేఎల్ రాహుల్ (66) రాణించారు. అనంతరం ఈ లక్ష్యాన్ని ఆస్ట్రేలియా నాలుగు వికెట్లు కోల్పోయి 43 ఓవర్లలోనే ఛేదించింది. ట్రావిస్ హెడ్ (137) శతక్కొట్టి భారత్ మూడో ప్రపంచ కప్ ఆశలపై నీళ్లు చల్లాడు. మార్నస్ లబుషేన్ (58) అర్ధ శతకం బాదాడు. టీమ్ఇండియా బలంపరంగా చూస్తే మరింత స్కోరు చేయాల్సింది.కానీ,శుభ్‌మన్ గిల్ (4),శ్రేయస్ అయ్యర్ (4),సూర్యకుమార్ యాదవ్ (18),రవీంద్ర జడేజా (9) నిరాశ పర్చారు.ఫైనల్‌లో ఓటమితో కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ ప్రపంచ కప్ కల నెరవేరలేదు.అయితే, టీమ్ ఇండియా 2024 టీ20 ప్రపంచకప్ సాధించడం వారికి ఉపశమనాన్ని ఇచ్చింది.

## టీమ్ఇండియా మెరుగైన ప్రదర్శన చేయాలంటే గంభీర్ ప్రశాంతంగా ఉండాలి: హర్భజన్



నవంబర్ 22 నుంచి ప్రారంభం కానున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీటీమ్ఇండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు కీలకం కానుంది. ఎందుకంటే అతని మార్గనిర్దేకత్వంలోనే స్వదేశంలో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌లో కివీస్ చేతిలో భారత జట్టు వైట్‌వాష్‌కు గురైంది. దీంతో టీమ్ఇండియా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాలు సంక్లిష్టం అయ్యాయి. ఆసీస్‌తో సిరీస్‌ను 4-0తో కైవసం చేసుకుంటే భారత జట్టు నేరుగా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుతుంది. దీంతో ఆస్ట్రేలియా పర్యటనలో టీమ్ఇండియా తిరిగి విజయపథంలో నడవాలని గంభీర్ కోరుకుంటున్నాడు. ఇందుకోసం వ్యూహాలను సిద్ధం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో గంభీర్‌కు భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కీలక సూచన చేశాడు. కంగారూల గడ్డపై టీమ్ఇండియా మెరుగైన ప్రదర్శన చేయాలంటే గౌతీ ప్రశాంతంగా ఉండాలన్నాడు.ఇప్పుడు అందరి దృష్టి అతనిపైనే ఉంది. ఈ సిరీస్‌లో గనుక భారత్ మెరుగ్గా ఆడకపోతే విమర్శకులకు గంభీర్ లక్ష్యంగా మారతాడు. గంభీర్ ప్రశాంతంగా ఉండాలని, జట్టు బాగా ఆడాలని నేను కోరుకుంటున్నాను" అని భజ్జీ పేర్కొన్నాడు. సిరీస్‌లో తొలి టెస్టు పెర్త్ వేదికగా జరగనుంది.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918




తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక

# జిల్లా అనుబంధం

|| బుధవారం 20 నవంబర్ - 2024 || పేజీలు : 4

# స్ఫూర్తి

## పాన్ డబ్బా నిర్వహాకుడు

ఎందరరెందరికో కాలక్షేపం
చాలా మంది అడ్డా పాన్ డబ్బా
ఏం భాయ్ ! అనే ఆత్మీయ పిలుపుతో
మదిని ఆలింగనం చేసుకునే
మాట తీరుతో అడ్రస్సు తెలియని
బాటసారులేందరికో చిరునామా చెప్పే
చలివేంద్రము పాన్ డబ్బా

ఎండిన సోరకాయలా
షాపుకు వేలాడుతునట్లు
నిండా నీళ్లున్న నదీలో
తల బయటికి పెట్టినట్లు
చేతులు కాళ్లు మాత్రమే పట్టే డబ్బాలో
చలియైన ఎండైన వానైనా భరించే
జీవన సమర యోధుడు
పాన్ డబ్బా నిర్వహాకుడు

బంధీఖాన లాంటి ఇరుకైన
గదియే వారికీ దేవాలయం
రంగు రంగుల అట్ట డబ్బాలే
వారి పూజా సామాగ్రి
చుట్టూపొగ మబ్బుల మధ్య
నిత్యం రగిలే సూర్యుడిలా
పిచ్చుకగూడు లాంటి గది నుండీ
ప్రపంచానికీ పచ్చదనాన్ని ఇస్తాడే గానీ
తనలో గూడు కట్టుకున్న
దుఃఖాన్ని బయటకీ రానీయడు

ఇక్కడ చేతులు పానులు చుడితేనే
ఇంట్లో నాలుగు వేళ్లు నోట్లోకీ పోయేవి
ఇక్కడ కాలు కదలక తపస్సు చేస్తేనే
ఇంట్లో కంచాలు కాస్త కదిలేవి

వేలడంత లేని వేర్రికుర్రాళ్లు
లేలేత వయసులో రింగులు
రింగులుగా పోగవదులుదుతుంటే
మనసు చివుకుమంటున్నా
ఏమీ అనలేని నిస్సహాయత

నిషాలో మునిగి వీధి పోరగాండ్లు
బూతులు మాట్లడుతుంటే
వయసుకు విలువ ఇవ్వట్లేదనే
దిగులు లేదు పాను కట్టడంలోనే
ఆనందం వెతుక్కుంటాడు
పాన్ డబ్బా నిర్వాకుడు

అడ్డగోలుగా మాట్లాడే వీధి రౌడీలకు
డబ్బా అంకుల్ ! అనే చిన్న పిల్లలకు
సరి సమానంగా స్పందిస్తూ
జీవన సారమేంటో బోధిస్తాడు

అమ్మాయిలకు చేతిలో గోరంటాకు
పండితే మంచి మొగుడోస్తాడట
ఎంతో మంది నోరు పండిస్తున్న
వీరి బతికు పండట్లేదేందుకో
పోద్దుగాల వచ్చి పోద్దుగూకిన
తరువాత కూడా పాన్ డబ్బాలోనే
రుతువులు మారినట్లు పాలనలు
మారిన వారి బతుకులలో లేదు
వసంతం.

డా.ఐ.చిదానందం
చరవాణి - 8801444335

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**చండూర్ నవంబర్ 19 (శాసనసభ న్యూస్) :** మునుగోడు మండలంలోని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల నుండి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ ఆడబిడ్డల రుణం తీర్చుకోవాల్సిన సమయం ఇదే

## - ప్రజా పాలన విజయోత్సవ సభలో రేవంత్ రెడ్డి.



**నర్సంపేట, (వరంగల్) శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 19 :** తెలంగాణ గడ్డపై సూర్య, చంద్రులు ఉన్నంత వరకూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు, ఆడబిడ్డలకు సంక్షేమ పథకాలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు..తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తాను టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా ఎన్నిక అయ్యానని రేవంత్ రెడ్డి చెప్పారు. మీరు భుజాల మీద మోయబట్టే మేమంతా ఇవాళ వివిధ హెూదాల్లో ఉన్నామని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకే ఆడబిడ్డల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీపై ఉంది. 2014 నుంచి 2019 వరకూ బీఆర్ఎస్ మంత్రివర్గంలో ఒక్క మహిళా మంత్రిగా లేరని ఆయన చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ మహిళలు ఇచ్చిన తీర్పుతో మ్నెదటి మంత్రివర్గంలోనే కొండా సురేఖ, సీతక్కకు మంత్రులుగా అవకాశం కల్పించామని సీఎం చెప్పుకొచ్చారు..ఈ ఓరుగల్లు ఆడబిడ్డలకే మంత్రివర్గంలో ప్రమ-ంఖస్థానం ఇచ్చి నేటి సభా నిర్వహణ కార్యక్రమాన్ని సైతం వారి చేతుల్లోనే పెట్టామని రేవంత్ తెలిపారు. ఇదే కాకుండా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపించామని ఆయన చెప్పారు. ఆమె తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పుతోందని అన్నారు. పాలకుర్తిలో ఓ రాక్షసుడు రాజ్యమేలుతుంటే యశస్విని రెడ్డి అనే సోదరి ఆ రాక్షసుడిని ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ కూడా ఆడబిడ్డనే అని ఆయన తెలిపారు. అనేక మంది మహిళా అధికారులు పలు జిల్లాలకు కలెక్టర్లుగా ఉన్నారని వెల్లడించారు. వరంగల్ కార్పొరేషన్ మేయర్‌గా కూడా ఓ మహిళలే ఉందని సీఎం చెప్పుకొచ్చారు. వారి రుణం ఇంకా తీర్చుకోవాల్సిన అవసరం ఉందని ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్ రెడ్డి చెప్పారు.

# కాళోజీ క్షేత్రం ప్రజలకు అంకితం




**నర్సంపేట, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 19 :** వరంగల్ నగరంలో నిర్మించిన కాళోజీ కళాక్షేత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం నాడు ప్రజలకు అంకితం చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధుల తోడుగా కళాక్షేత్రానికి ప్రారంభోత్సవం చేశారు. అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజా కవి కాళోజీ నారాయణ రావు గారి విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కాళోజీ ఫోటో గ్యాలరీని, అలాగే తొలి ప్రదర్శనగా వారి జీవితంలోని కొన్ని ఘట్టాలను గుర్తుచేస్తూ రూపొందించిన లఘుచిత్రాన్ని వీక్షించారు. అక్కడే డిజిటల్ పద్ధతిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పిడి, పి ఈ టి ల సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సాబేర్ ఎంపిక

## విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించడమే లక్ష్యం

## విద్య అభివృద్ధికి కృషి, పేద ప్రజలకు సేవలు మరువలేనివి

**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 19) :** తెలంగాణ పిడి, పి ఈ టి ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ సాబేర్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాదులో ప్రెస్ క్లబ్ సమావేశంలో రాష్ట్ర కమిటీ నాయకులు నియామక పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం, చింతపట్ల గ్రామ సాబేరు పీఈటీగా విధులు నిర్వహిస్తూ, విద్యార్థులను ఎంతోమందిని తీర్చిదిద్దారు. నిరంతరం విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహిస్తూ, ఉన్నతమైన క్రీడాకారులను తీర్చిదిద్దడమే కాకుండా, తమ పని చేసిన పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడుతూ వ్యాయామ విద్యాభివృద్ధి కోసం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, నిజాయితీగా పనిచేసిన గుర్తింపు ఉన్నది. ఆ సంఘం రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ సాబేరును నియమించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర కమిటీ




సభ్యులు అధ్యక్షుడిగా ధూమర్ల నిరంజన్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ నిరంజన్ యాదవ్, కోశాధికారిగా భాస్కర్, ఉపాధ్యక్షులుగా నాంచారి శ్రీనివాస్, శంకర్ నాయక్, గిరిబాబు, కాజా, సంయుక్త కార్యదర్శి రవి, రమణ, సంతోష్ కమిటీగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు సబ్ ఇన్ స్పెక్టర్ కి ఘన సన్మానం

**చండూర్ నవంబర్ 19 (శాసనసభ న్యూస్) :** భారతీయ జనతా పార్టీ మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో మునుగోడు కు నూతనంగా వచ్చిన సబ్ ఇన్ స్పెక్టర్ ఇర్గి రవి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో చిరు సన్మానం చేసిన మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య, జిల్లా పార్టీ కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్ , మండల పార్టీ ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ గౌడ్, ఏర్పుల క్రాంతి కుమార్, దళిత మోర్చా మండల



అధ్యక్షులు పందుల యాదయ్య,బోయపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ వాలీబాల్ టోర్నమెంట్ కు అల్లంపల్లి తేజస్విని ఎంపిక

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 19 :** చింతపల్లి మండలం వింజమూరు గ్రామ ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ఆలంపల్లి తేజస్విని తండ్రి ఆలంపల్లి కిషన్ వింజమూరు హైస్కూల్ లో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థిని. నేషనల్ వాలీబాల్ టోర్నమెంట్ కు అర్హత సాదించినందున చింతపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాడు తేజస్వినిని ఘనంగా సత్కరించి, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగే అండర్ 14 గేమ్స్ టోర్నీలో పాల్గొన్నందుకు రవాణా ఖర్చుల నిమిత్తం 17000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. తనను సన్మానించి, సహకరించిన ప్రతి ఒక్కరికి



పేరుపేరునా తేజస్విని తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

# దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించండి

**- 30 న మహాశివుడి రుద్రాభిషేకం, రుద్ర హోమాల్లో పాల్గొనండి.**

**- దేవాలయ అద్యక్షుడు జెల్ల వెంకటేష్, అర్చకులు విద్యాసాగర్ అయ్యగారు.**

**చండూర్ నవంబర్ 19 (శాసనసభ న్యూస్):** ఘట్టుపాల్ మండలం పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం ఉప్పల్ గట్టు, ఘట్టుపాల్ యందు శివునికి రుద్రాభిషేకం, రుద్ర హోమం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. కార్తీకమాసం లో చేసే దానం , పూజ , పుణ్యం ఏదైనా విశేష ఫలితములనే ఇస్తుంది. కనుక కార్తీక అమావాస్య 30వ తేదీ శనివారం ఉదయం 10 గం లకు మూడు



శతాబ్దముల కిందటే స్వయంభువుగా వెలసిన శ్రీ శ్రీ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం , ఉప్పలగట్టు , ఘట్టుప్పల యందు శివునికి రుద్రాభిషేకము ,రుద్ర హోమము జరుపబడుచున్నవి . అన్న ప్రసాద వితరణ కూడా ఉ ంటుంది. విచ్చేయు భక్తుల సౌకార్యార్థం దేవాలయం వరకు రోడ్డు ఏర్పాటు చేయనైనది. దేవాలయం అభివృద్ధి కొరకు నిర్వహణ కొరకు పై పూజా కార్యక్రమములలో పాల్గొనే భక్తులు 1,116 రూపాయలు రుసుముగా చెల్లించాలి. పూజా, హోమ సామాగ్రి దేవస్థానం వారే ఏర్పాటు చేస్తారు . భక్తులు ధన మన శక్తి రూపములలో సహకరించి దేవాలయ అభివృద్ధికి పాటు పడి మహిమాన్విత మైన భగవంతుని కృపకు పాత్రులు కాగలరని కోరారు.గమనిక: పూజ కైంకర్యములలో పాల్గొనే వారు సాంప్రదాయ దుస్తులు ( ధోతి లేదా లుంగీ కండువా , స్త్రీలు చీరలు ) ధరించిన వారిని మాత్రమే అనుమతిస్తారు .ఒక టికెట్ కి ఇద్దరికీ మాత్రమే ప్రవేశము మరిన్ని వివరాలకు కొరకు ఆలయ అర్చకులు విద్యాసాగర్ అయ్యగారు 95050 97070, 8184808080ని దేవాలయ అధ్యక్షులు జెల్ల వెంకటేష్ 93983 99171 ను సంప్రదించగలరు .

# మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఘనంగా 107వ జయంతి వేడుకలు.

**చండూర్ నవంబర్ 19 (శాసనసభ న్యూస్) :** చండూరు మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు కొరిమి ఓంకారం, అనంత చంద్రశేఖర్ గౌడ్ అద్వర్యం లో భారతరత్న అవార్డు గ్రహీత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్బంగా ఇందిరా గాంధీ విగ్రహనికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ ట్రస్మా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ లు కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేశ్, సేవాదల్ జిల్లా అధ్యక్షుడు సాగర్, ఆంజనేయులు, సాపిడి రాములు, గండు వెంకట్ గౌడ్, కల్లెట్ల మారయ్య, భూతరాజు దశరథ, బెల్లకొండ శేఖర్, గండూరి జనార్ధన్, పన్నాల లింగయ్య,



మొహమ్మద్ గని, చొప్పరి రాజు , మాస కృష్ణ, ఐతరాజు మల్లేష్, మణిపాల్ రెడ్డి, ఇరిగి రాజు, ఇరిగి వెంకటేశం, శ్రీను, పంగ రామకృష్ణ, ఇరిగి శంకర్, పోలె యాదయ్య, కళీళ్, రమేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# చింతపట్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి

## ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్‌కి వినతి పత్రం అందజేత

**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 19) :** మండల పరిధిలో చింతపట్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు ఆలంపల్లి జంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ వెంకట నర్సప్ప కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఉదయం 8 గంటల సమయానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, రైతులు కూలీలు కార్మికులు ఉపాధి కోసం ఇబ్రహీంపట్నం, హైదరాబాదు వెళ్తూ జీవనం కొనసాగిస్తుంటారు. సమయానికి బస్సులు లేక సాగర్ హైవే రోడ్డు గేటు వరకు కాలి నడకన నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్నారు. అందుకని డిపో మేనేజర్ బస్సు సమస్య పరిష్కరించాలని ఉదయం 8 గంటలకు, సాయంత్రం 8 గంటలకు బస్సు సౌకర్యం



కల్పించాలని కోరారు. మేనేజర్ మాట్లాడుతూ.. గ్రామస్తుల వివరాల మేరకు.. బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు సిహెచ్ సత్యం, గిరికాంత్, పార్టీ సీనియర్ నాయకులు అచ్చన్న నరసింహ, ప్రభాకర్, మస్కు గణేష్, శ్రీనివాస్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సైకిల్ పెట్రోలింగ్

## - ప్రయాణికులకు అవగాహన

**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 19) :** యాచారం ప్రయాణికుల ప్రాంగణంలో పోలీసుల సైకిల్ పెట్రోలింగ్ పై ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి అవగాహన కల్పించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికులకు వస్తువుల భద్రత, బంగారు ఆభరణాలు, ఫుట్ పాత్ ప్రయాణం, ఈవ్ టీజింగ్ చేసే అల్లరిమూకల పట్ల అప్రమత్తంగా ఉండి, అవసరమైతే షీ టీం లేదా 100 కాల్ కు సమాచారమిచ్చి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నేరాల నియంత్రానికై పోలీస్ పెట్రోలింగ్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీసులు ప్రజల



సహకారంతో నేరాలను అరికట్టేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శంకర్, డబ్ల్యూ పీ సీలు అనురాధ, సాయికుమారి తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి సాయి సన్నిధిలో సాయి భక్త కోర్ కమిటీ సమావేశం

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 19 :** షిరిడి సాయి భక్త ఐక్యవేదిక(హైదరాబాద్, తెలంగాణ) ఆధ్వర్యంలో నవంబర్ 27న హైదరాబాద్ లో తెలంగాణా సాయి ఆలయ నిర్వాహకులచే నిర్వహించే కార్యక్రమం గురించి,మంగళవారం సాయి భక్త కోర్ కమిటీ ఆలయాల చైర్మన్లు చింతపల్లి సాయి సన్నిధికి విచ్చేసి సాయిబాబా ఆశీస్సులు తీసుకొని 27న భాగ్యనగరంలో జరిగే సమావేశంపై కార్యాచరణ నిర్వహణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ



సమావేశంలో ఆలయాల చైర్మన్లు పలు విషయాలు చర్చించడం జరిగింది.

# డిసెంబర్ 2న సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయాలి: జెర్రిపోతుల ధనంజయ

**చండూర్ నవంబర్ 19 (శాసనసభ న్యూస్) :** సిపిఎం నల్లగొండ జిల్లా 21వ మహాసభల సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాలగూడ జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలో మిర్యాలగూడలో జరగనున్న జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడేది ఎర్ర జెండా నే అని ఆయన అన్నారు. రైతులకు పంట పెట్టుబడి కింద ఇస్తున్న రైతుబంధు,రైతు బీమా పథకాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హామీలను అమలు చేయడంలో ఘోర వైఫల్యం చెందారని ఆయన విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగి నేటికీ సంవత్సరం కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజల పైన ఆర్థిక భారాలు మోపారని



వాటికి వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమించాలని ఆయన పిలుపు నిచ్చారు.జిల్లా మహాసభలకు జన సమీకరణ చేస్తున్నట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు. చండూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు, రైతులు, రైతు కూలీలు, కార్మికులు, కర్షకులు మేధావులు సబ్బండ వర్గాల ప్రజలు హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనిఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు చిట్టిమల్ల లింగయ్య, కే నరసింహ, నారపాక జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ మోటార్స్ షోరూంలో మారుతీ సుజుకీ కారు ప్రారంభం

**యాచారం శాసనసభ న్యూస్ (నవంబర్ 19 ) :** మార్కెట్ లో మారుతి కార్లకు భలే మంచి డిమాండ్ ఉందని ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని బొంగులూర్ పవన్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ షోరూంలో మారుతి సుజుకి న్యూ డాజ్ లింగ్ డిజైర్ లాంచింగ్ కారును ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజుతో కలిసి ఆయన ప్రారంభించారు.



ఈ సందర్భం గా చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... నూతన మారుతి సుజుకి కారులో 6 ఎయిర్ బ్యాగ్స్, సేఫ్టీలో ఫైవ్ స్టార్ రేటింగ్, సరికొత్త డిజైన్, మంచి మైలేజ్ తో మార్కెట్ లోకి విడుదల చేశారని అన్నారు. నిజంగా మార్కెట్ లోకి సరికొత్త డిజైన్ల కార్లను తీసుకురావడం శుభసూచకం అన్నారు. సరికొత్త మారుతి సుజుకి కారును ప్రారంభించడం సంతోషంగా



ఉందన్నారు. వినియోగదారులు మారుతి సుజుకి కార్లను సద్వినియో గం చేసుకోవాలని సూచించారు. అనంతరం నూతన మారుతి సుజుకి కారును ఆయన నడిపారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, ఏసీపీ కేవీపీ రాజులను మోటార్స్ షోరూం సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె గణేష్ గౌడ్, మేనేజర్ నరేష్, శ్రీనివాస్, రిషీకేశ్ రెడ్డి, పవన్ మోటార్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 21న రంగారెడ్డి జిల్లాకు బీసీ కమిషన్ బృందం రాక - కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం నవంబర్ 21న రంగారెడ్డి జిల్లాకు విచ్చేయనుందని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్ గిరి, వికారాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి నవంబర్ 21న రంగారెడ్డి లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీ.సీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు. అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా సమర్పించ వచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కు నివేదించ వచ్చని కలెక్టర్ సూచించారు.

# చండూర్ ఎమ్.ఆర్.ఓ. కి వినతి పత్రం

**చండూర్ నవంబర్ 19 (శాసనసభ న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో పేద, మధ్య తరగతి వర్గాలైన బిసి, ఎస్సి,ఎస్టీ, ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు సమస్యలను పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు నేరళ్ళ లింగయన్ కోరారు. మంగళవారం మండల కమిటీ ఆధ్వర్యంలో చండూరు మండల ఏం.ఆర్.ఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లింగయన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలొ ఉన్న ప్రజలందరికీ కేజీ నుంచి పేజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యని అందించాలని, ప్రజలందరి నాణ్యమైన ఉచిత వైద్యం అంధించాలని కోరారు. సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను కాపాడాలి ప్రతీ గ్రామంలో ఆధునిక హాస్పిటల్ నిర్మించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ముందు 5 డిమాండ్స్ ను ఉంచుతున్నామని అన్నారు.ప్రజలందరికీ చేసుకోవడానికి వారి అర్హతలను బట్టి ఉపాధిని కల్పించాలన్నారు. అర్హులైన వారందరికీ




సాగునీటి సౌకర్యం గల ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలని, అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లునీ నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ 5 పథకాలకు పూలే, అంబేడ్కర్, సాహు మహారాజ్, కానీరాం పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసి రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజల బ్రతుకులు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ శ్రీశైలం, మండల నాయకులు సుమన్, శంకర్, రాజకుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# రూ. 25 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**యాచారం శాసనసభ న్యూస్ (, నవంబర్ 19 ) :** ప్రణాళిక బద్ధంగా మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రధానంగా అన్ని కాలనీలలో మౌలిక వసతులకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంగళవారం ఆదిభట్ల మున్సిప ల్ పరిధిలోని 7 వ వార్డులో కాకి గణేష్ ఇంటి నుండి దేవరపల్లి ఈశ్వరయ్య ఇంటివరకు, పురుషోత్తం ఇంటి నుండి జలంధర్ బట్టల షాపు వరకు రూ. 25 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను స్థానిక కౌన్సిలర్ నీళ్ళ దాసు గౌడ్ తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మున్సిపాలిటీలో అభివృద్ధి వేగవంతంగా పరుగులు పెడుతోందన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి లో ముందుకు పోతున్నట్లు వివరించారు.అన్ని వార్డులకు సమాంతరంగా నిధులను కేటాయిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా వార్డులలో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధిలో ఎక్కడ కూడా రాజీపడే ప్రసక్తే లేదన్నారు. స్వచ్ఛ మున్సిపాలిటీగా



తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. కాలనీల్లో ఎలాంటి ఇబ్బందులూ ఉన్న నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కౌన్సిలర్ల సహకారంతో మున్సిపాలిటీని బ్రహ్మాండంగా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. నాణ్యత విషయంలో ఎక్కడ కూడా రాజీపడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో నీళ్ళ శ్రీకాంత్, యాదయ్య, రవీందర్, బాలరాజ్, కాకి గణేష్, యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ రమేష్, కాలనీ వాసులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం







**నర్సంపేట,శాసనసభ ప్రతినిధి నవంబర్ 19 :** స్థానిక జయముఖి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం 19 వ తేదీన నేషనల్ సర్వీస్ స్కీం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులచే రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 250 విద్యార్థులు రక్తందానం చేసారని కళాశాల యాజ మాన్యం చెంద్రశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జానకి మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని రక్తదానంతో మరొకరికి ప్రాణదానమని, విద్యార్థి దశలో రక్త అవగాహనా పెంచుకోవాలని తెలిపారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు సేవ చేసే లక్షణాలను అలవార్చుకోవాలని అన్ని దానల్లో రక్తదానం గొప్పదానం అని తెలిపారు.రక్త దానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ కిషన్ రావు అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జానకి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, డీన్ అఫ్ అకాడమిక్ హమీద్ పాషా, వివిధ విభాగల ఆధిపతులు డాక్టర్ జోస్ మెర్రి, డాక్టర్ గౌతమి, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ జవహర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సందీప్, సతీష్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ రైతుల నుండి ఏవోల ద్వారా దరఖాస్తులు స్వీకరించాలి

### - సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారి.





**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 19 :** జిల్లాలో పదివేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుకు రైతుల నుండి ఈనెల 30వ తేదీ వరకు ఏఈవోలు ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని మినీ సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు ఎంఈఓలు, మెడికల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏఈఓ లు క్లస్టర్ కు 200 ఎకరాల లక్ష్యంగా ఆయిల్ ఫామ్ సాగుకు రైతుల నుండి దరఖాస్తుల స్వీకరించాలని అన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 1590 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగులో ఉందని, ఆయిల్ ఫామ్ పది వేల ఎకరాల్లో సాగు చేస్తే మన జిల్లాకు కంపెనీ వస్తుందని అన్నారు. ఎన్.ఆర్.జి.ఎస్ ద్వారా మొక్కలు నాటడం, మొక్కల పెంపకం కూడా చేపడుతున్నారని అన్నారు.ఈ నెల 21 గురువారం నుండి జిల్లాలోని హాస్టల్స్ పాఠశాలలు, హాస్పిటల్స్ లో ఎలాంటి పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉండే విధంగా స్పెషల్ డ్రైవ్ వారం రోజులపాటు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మొత్తం పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టి గ్రాస్ కటింగ్ మిషన్లను కొనుగోలు చేసి ఎలాంటి గడ్డి పిచ్చి మొక్కలు లేకుండా ఈ డ్రైవ్ చేపట్టాలని అన్నారు. ఆ తదుపరి జిల్లా ప్రత్యేక అధికారులు ప్రతి హాస్టల్లో హాస్పెటల్ లో, పాఠశాలలో పరిశుభ్రతల పై తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలో హాస్టల్స్ లో హాస్పిటల్స్ లో ముందస్తు అనుమతి లేకుండా అధికారులు సిబ్బందికి గైర్హాజరు అయితే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.తదుపరి ఆరోగ్య శాఖపై సమీక్షిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో డెలవరీల శాతం తక్కువగా ఉన్నందున దాన్ని అధిగమించేందుకు డాక్టర్లు సిబ్బంది కృషి చేయాలని అన్నారు. గర్భిణీలకు అవసరమైన పరీక్షలు నిర్వహించాలని, అదే విధంగా అవసరమైన మందులను అందజేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీలు, చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లులు చెల్లింపులు జరిగేలా ధాన్యం సేకరణ జరిగిన వెంటనే ఆన్లైన్లో ఓ పి ఎం ఎస్ వివరాలు నమోదు చేసే పక్కాగా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు ధాన్యం తరలింపును వెంటనే చేపట్టాలని ఏఈవోలు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది ఏర్పడకుండా చూడాలని అధికారులకు సూచించారు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు అండగా రైతు భరోసా సభ

### - ముఖ్యఅతిథిగా బూర నరసయ్య గౌడ్.





**ఇబ్రహీంపట్నం, శాసనసభ ప్రతినిధి నవంబర్ 19 :** రంగారెడ్డి జిల్ ఇబ్రహీంపట్నం మండలం వెలిమినేడు గ్రామంలో ఏరోస్పేస్ కంపెనీ కోసం ప్రభుత్వం భూములు తీసుకుంటుంది. భూములు కోల్పోతున్న " భూ నిర్వాసితులకు అండాగా బిజెపి భరోసా " సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భువనగిరి మాజీ ఎంపి డాక్టరు బూర నర్సయ్య గౌడ్ హాజరైయ్యారు అనంతరం సభలో ప్రసంగిస్తూ...వెలిమినెడు గ్రామంలో కంపెనీ కోసం ప్రభుత్వం భూములు తీసుకుంటుంది, భూములు కోల్పోయిన బాధితులు అందరూ చిన్నా సన్నకారు రైతులె ఉన్నారు వారందరూ తీవ్రంగా నష్టోతున్నారు కాబట్టి ఈ భు నిర్వాసితులకు మార్కెట్ ధర కట్టివ్వాలి లేదా ఏదైతే కంపెనికి భూమి ఇస్తున్నారో ఆ కంపెనిలో రైతులకు వాటా ఇవ్వాలి లేదా వారికి భూమికి బదులుగా భూమి కేటాయించాలి డిమాండ్ చేశారు.భూ నిర్వాసిత రైతూ కుటుంబాలకు బీజేపీ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుంది అని భరోసా కలిపించడం జరిగింది.

## ఇట్టుక బట్టిల అనుమతులను రద్దు చేయాలని ఎమ్మార్వో, ఎంపీడీవోలకు వినతి

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 19 :** చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామంలో కొత్తగా ఏర్పడుతున్నటువంటి ఇటుకల బట్టీలలో జరుగుతున్న పనులను వెంటనే నిలిపివేయాలని మండల తహసిల్దార్ రమాకాంత్ శర్మ, ఎంపీడీవో సుజాత కు మంగళవారం నాడు నసర్లపల్లి గ్రామస్తులు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. నసర్లపల్లి గ్రామం చుట్టూ ఇటుక బట్టిలు కూతవేటు దూరంలో ఏర్పాటు చేయడంతో పొగ, దుమ్ము, ధూళితో చుట్టుపక్కల రైతులు అలాగే ఊర్లో ఉన్న గ్రామస్తులకు తప్పకుండా ఇబ్బంది జరుగుతుందన్నారు. పెద్ద పెద్ద శబ్దాలతో బాంబు బ్లాస్టింగ్ చేయడం వలన చుట్టుపక్కల రైతుల పొలాల్లో రాళ్లు పడడం జరుగుతుంది. కావున ఇటుక బట్టీలు ఏర్పాటు అయితే రానున్న రోజుల్లో ఇక బట్టీల వలన ఊర్లో ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. భవిష్యత్తు కార్యాచరణ పై గ్రామస్తులు ఏకగ్రీవంగా ఆలోచించడం జరుగుతుంది. కావున ఇటుక బట్టీలను పూర్తిగా తీసివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్, ఎంఆర్పిఎస్





మండల ఉపాధ్యక్షులు నల్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోడేటి రవి, బిజెపి మండల నాయకులు కోడిదాల శ్రీను,సిరిసనగండ్ల శీను, బిఆర్ఎస్ నాయకులు రాశిక శివ,నల్ల అంజయ్య, నల్ల శ్రీను, నల్ల వెంకటరమణ,శివ, అడ్వకేట్ చెన్నయ్య, నల్ల ప్రసాద్. తదితరులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

## స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లలో ఏ,బి,సి,డి,ఈ గా వర్గీకరించాలి...

### - బిసి డెడికేటెడ్ కమిటీ చైర్మన్ కి వినతిపత్రం.





**తెలంగాణ శాసనసభ న్యూస్, స్టేట్ నెట్వర్క్ ఇన్చార్జ్ (పి వెంకటేష్) నవంబర్ 19 :**19 తేదీ మంగళవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ సంక్షేమ భవనం హైదరాబాద్ రాష్ట్రంలో 129 బీసీ తరగతులకు గాను కొన్ని తరగతులు మాత్రమే బీసీ రిజర్వేషన్ పొందుతున్నారు. కావున బీసీ లోని అన్ని తరగతులకు రిజర్వేషన్లు ఇవ్వాలని వెనుకబడిన తరగతులందరికి స్థానిక సంస్థలో ప్రాతినిథ్యం కల్పించాలని కోరుతూ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిటీ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందించిన తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాచమల్ల బాలకృష్ణ,నాయి బ్రాహ్మణ సేవాసంఘం విద్యార్థి సంఘం అధ్యక్షులు మామిడాల రవికుమార్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాచమల్ల బాలకృష్ణ మాట్లాడుతూ 100 పైగా ఉన్నా తరగతుల వారికి సర్పంచ్,వార్డ్ మెంబర్, ఎంపీటీసీ, జడ్పిటిసి, జిల్లాపరిషత్ చైర్మన్, కౌన్సిలర్, కార్పొరేటర్ కనీసం ప్రాతినిధ్యం పొందలేక పోతున్నారని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు.అనేక సంవత్సరాలుగా స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లులలో ఏ, బి,సి,డి,ఈ వర్గీకరణ ఉండాలని డిమాండ్ చేసినా కూడా పాలకులు పెడచెవి న పెట్టారని ఆయన కమిషన్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల రిజర్వేషన్లులో 42 శాతం పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని అదేవిధంగా విద్యా, ఉద్యోగ రంగాలలో ఏవిధంగానైతే బీసీ రిజర్వేషన్లలో ఏ,బి,సి,డి చేస్తూ అందిస్తున్నారో అదే మాదిరిగా స్థానిక రాజకీయ రిజర్వేషన్లు కూడా వర్గీకరణ చేసి అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. బిసి డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావు సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి రికమండేషన్ చేస్తామని హామీ ఇచ్చారు.